TGTEL/25/A4111

# మంచితనం

దినపత్రిక

జర్నలిస్ట్

MANCHITANAM JOURNALIST DAILY




www.manchithanam.in

గురువారం, మార్చి 19 2026, సంపుటి : 02 సంచిక : 229 - పేజీలు - 8 వెల : 5 రూ/..

## రేవంత్ గుడ్ న్యూస్ 'కల్యాణ లక్ష్మి' సాయం పెంపు,

# రూ.2,016 పెన్షన్ ఇక నుంచి..

హైదరాబాద్ :తెలంగాణ ప్రభుత్వం పండుగ వేళ గుడ్ న్యూస్ చెబుతోంది. 2026-27 వార్షిక బడ్జెట్ ను అసెంబ్లీ లో ప్రవేశ పెట్టేందుకు ప్రభుత్వం తుది కసరత్తు చేస్తోంది. ఈ సారి బడ్జెట్ లో పెండింగ్ హామీల అమలు దిశగా ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. అందులో భాగంగా పెన్షన్ పెంపు ఒకే సారి కాకుండా దశల వారీగా పెంచేందుకు నిర్ణయించారు. దీంతో పాటుగా కల్యాణ లక్ష్మీ/ షాదీ ముబాకర్ మొత్తాన్ని పెంచనున్నారు. సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తూనే.. మౌలిక వసతుల కల్పన దిశగా బడ్జెట్ కేటాయింపులు ఉండే అవకాశం కనిపిస్తోంది.తెలంగాణ ప్రభుత్వం 2026-27 బడ్జెట్ ప్రతిపాదనల పైన తుది కసరత్తు చేస్తోంది. ఈ సారి బడ్జెట్ ప్రతిపాదనల్లో వ్యసాయం, సంక్షేమ రంగాలకు బడ్జెట్‌లో పెద్ద పీట వేయనుంది. రైతు భరోసా, సన్నాలకు రూ.500 చొప్పున బోనస్, రైతు బీమా, ఆయిల్‌పామ్ సాగు వంటి పథకాలకు నిధులు కేటాయించనుంది. యంగ్ ఇండియా సమీకృత గురుకుల విద్యాలయాలకు ప్రాధాన్యత దక్కనుంది.



కాగా.. పెండింగ్ లో ఉన్న ఎన్నికల హామల అమలు దిశగానూ బడ్జెట్ లో కేటాయింపు లు ఉంటాయని తెలుస్తోంది. అందులో భాగంగా కల్యాణలక్ష్మి/ షాదీ ముబారక్ పథకం కింద ఇచ్చే ఆర్థిక సాయాన్ని ఈసారి పెంచే ఆలోచన చేస్తున్నారు. ఈ మేరకు ప్రస్తుతం రూ.1,00,116 అందిస్తున్నారు. ప్రస్తుత ఆర్థిక సాయానికి మరో రూ.50 వేలు పెంచి రూ.1,50,116 చొప్పున అందించే విధంగా బడ్జెట్ కేటాయింపులు చేయనున్నట్లు తెలుస్తోంది.అదే విధంగా చేయూత పింఛన్లను కూడా పెంచేందుకు కసరత్తు చేస్తున్నారు. పెన్షన్లు పెంచుతామని ఎన్నికల సమయంలో కాంగ్రెస్ నేతలు హామీ ఇచ్చారు. ప్రస్తుతం రూ.2,016 చొప్పున పింఛను అందిస్తోంది. 500 పెంచి, రూ.2,516 చొప్పున ఇచ్చే అవకాశాలు ఉన్నాయి. కాలేజీ విద్యార్థినులకు ఈ-స్కూటీలను అందజేస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చింది. ఈసారి బడ్జెట్‌లో ఈ పథకాన్ని ప్రవేశపెట్టే అవకాశం కనిపిస్తోంది. దీని కింద రూ.1600 కోట్లు కేటాయింపు లు చేయాల్సిన అవసరం ఉంటుందని అధికారులు చెబుతున్నారు.

## యుద్ధం వేళ.. మోదీ మంత్రివర్గం

# సంచలన నిర్ణయాలు



న్యూఢిల్లీ:పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు ఏమాత్రం తగ్గడం లేదు. రెండు వారాలుగా ఇరాన్- ఇజ్రాయెల్- అమెరికా మధ్య యుద్ధం కొనసాగుతూనే ఉంది. ఇరాన్ రాజధాని టెహ్రాన్ సహా అనేక కీలక ప్రాంతాలపై ఇజ్రాయెల్, అమెరికా క్షిపణులు దాడులకు పాల్పడుతూనే ఉన్నాయి. అలాగే లెబనాన్ రాజధాని బీరుట్ పైనా ఇజ్రాయెల్ భీకర దాడులకు పాల్పడుతోంది. మరోవైపు ఇజ్రా యెల్ తో పాటు అమెరికా సైనిక స్థావరాలే టార్గెట్ గా ఇరాన్ దాడులు చేస్తోంది. ఈ నేపథ్యంలో కేంద్ర కేబినెట్ సమావేశం అయింది. ప్రధాని మోదీ అధ్యక్షతన ఈ సమావేశం జరిగింది.ప్రధాని మోదీ అధ్యక్షతన కేంద్ర కేబినెట్ సమావేశం అయింది. ఈ సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఇందుకు సంబంధించిన వివరాలను కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ వెల్లడించారు. ఈ మేరకు రూ.33,660 కోట్లతో 'భారత్ ఆద్యోగిక్ వికాస్ యోజన' పథకానికి మంత్రివర్గం ఆమోదం తెలిపిందని వివరించారు. భారత్ ను స్వయం సమృద్ధిగా మార్చడమే ఈ పథకం లక్ష్యమని అన్నారు. దాంతోపాటు 100 పెద్ద పారిశ్రామిక నగరాలను అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు.ఇక భారత్ లో తయారైన వస్తువులను ప్రపంచవ్యాప్తంగా విక్రయించడమే వైష్ణవ్ తెలిపారు.

## కేసీఆర్ కు జీతం కట్ పై నిర్ణయం



హైదరాబాద్ :అసెంబీ సమావేశాల్లో భాగంగా సీఎం రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. డిసెంబర్ 1, 2023 నుంచి ప్రధాన ప్రతిపక్ష నాయకుడు కేసీఆర్ 1 కోటి 6 లక్షల 56 వేల 674 రూపాయలు జీతభ త్యాలు పొందారని అన్నారు. విధ ులకు హాజరు కాకుండా జీతభత్యాలు తీసుకో వడ ంపై ఒక నిర్ణయం తీసు కోవాలని సూచి ంచారు. ఇప్పటికైనా కేసీఆర్ సభకు రా వాలని, వస్తారని ఆశిసు ్తన్నానని తెలి పారు."అసెంబ్లీ ప్రాంగణంలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించుకున్న సందర్భంగా ప్రధాన ప్రతిపక్ష నాయకుడు వస్తారని అనుకున్నాం. కొత్త గవర్నర్ కు శుభాకా ంక్షలు చెబుతారని భావించాం. కానీ ప్రధాన ప్రతిపక్ష నాయకుడు సభకు రాలేదు. రాజులు పోయినా, రాజ్యాలు పోయినా... కొందరిలో రాచరిక పోకడలు మాత్రం పోలేదు. కానీ ఇప్పుడు ప్రజాస్వామ్యంలో ప్రజలే రాజులుగా మారి ప్రజాస్వామ్య పద్ధతిలో నాయకులను ఎన్నుకుంటున్నారు" అని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు."కొందరు ఇంకా తమను తాము రాజులుగా భావిస్తున్నారు. ప్రజలే తప్పు చేశారని అనుకుంటున్నారు. నియంత పోకడలను అనుసరిస్తూ ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నారు. అధికారంలో ఉన్నప్పుడు అదే అహంకార ధోరణి ప్రదర్శించారు. ప్రజలు బుద్ధిచెప్పి ప్రతిపక్షంలో కూర్చోబెట్టినా ఇప్పుడూ అదే తీరుగా ప్రవ ర్తిస్తున్నారు" అని సీఎం రేవంత్ స్పష్టం చేశారు."తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆలోచనలు, ఆకాంక్షలను ప్రతిభింబిస్తూ, రాష్ట్ర అభివృద్ధి పట్ల ను ఆవిష్కరిస్తూ... చరిత్రాత్మకం.

# మూసీ ప్రక్షాళనకు కాదు..

## లక్షన్నర కోట్ల దోపిడీకే మేం వ్యతిరేకం

### : కేటీఆర్

హైదరాబాద్ :మూసీ నది ప్రక్షాళనకు తమకు ఎలాంటి వ్యతిరేకత లేదని, అయితే ప్రభుత్వం మూసీ ప్రాజెక్ట్ పేరుతో లక్షన్నర కోట్ల రూపాయల దోపిడీకి పాల్పడుతున్నందున దాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్ స్పష్టం చేశారు. ఈ అంశంపై ప్రభుత్వ వైఖరికి నిరసనగా ఈ రోజు అసెంబ్లీ నుంచి వాకౌట్ చేస్తున్నట్లు ఆయన ప్రకటించారు.ఇవాళ అసెంబ్లీలో మూసీ ప్రాజెక్టుకు సంబంధించిన పలు కీలక అంశాలపై కేటీఆర్ సహా బీఆర్ఎస్



ఎమ్మెల్యేలు ప్రభుత్వాన్ని తీవ్రంగా నిలదీశారు. ముఖ్యంగా డీపీఆర్ తయారీ, ఇళ్ల కూల్చివేతలు, భూసేకరణ, ప్రాజెక్ట్ వ్యయం పెంపు, అలాగే ప్రభుత్వం చేస్తున్న విభిన్న ప్రకటనలలో ఉన్న విరుద్ధతలను ఎత్తిచూపుతూ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కేటీఆర్, సుధీర్ రెడ్డి, కాలేరు వెంకటేష్, బండారు లక్ష్మారెడ్డి కలిసి మూసీ ప్రాజెక్టుపై అనేక సందేహాలను వ్యక్తం చేశారు.మొత్తం 16 వేల కోట్లతో పూర్తయ్యే ప్రాజెక్టును లక్షన్నర కోట్లకు పెంచడం వెనుక ఉద్దేశ్యం ఏమిటో ప్రభుత్వం చెప్పాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి ఒకవైపు లక్షన్నర కోట్లు అంటుండగా, సభలో మాత్రం నాలుగు, ఐదు వేల కోట్లు అని చెప్పడం ఎలా సాధ్యమైందని ప్రశ్నించారు.

## ఈడీ దాడులు జరుగుతుంటే అడ్డుకుంటారా..

# మమతా బెనర్జీపై సుప్రీం కోర్టు ఆగ్రహం



పశ్చిమ బెంగాల్:పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీపై భారత సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ఒకవైపు ఈడీ దాడులు జరుగుతుంటే, అక్కడికి దూసుకెళ్లి, దాడుల్ని అడ్డుకుంటారా అంటూ మండిపడింది. ఐప్యాక్ ఆఫీసు, ఆ సంస్థ చీఫ్ ఇంటిపై ఈడీ దాడుల సందర్భంగా మమతా బెనర్జీ అడ్డ తగిలిన సంగతి తెలిసిందే. దీనిపై ఈడీ దాఖలు చేసిన పిటిషన్ విచారణ సందర్భంగా సుప్రీం కోర్టు తాజాగా స్పందించింది. ఈ మేరకు బుధవారం జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రా, జస్టిస్ ఎన్వీ అంజారియా ఆధ్వర్యంలోని బెంచ్ కీలక ఆగ్రహం వ్యక్తం చేసింది.గత జనవరి 8న పశ్చిమ బెంగాల్, కోల్‌కతాలో ఐ ప్యాక్ సంస్థ ఆఫీసులపై, ఆ సంస్థ చీఫ్ ప్రతీక్ జైన్ ఇంటిపై ఈడీ దాడులు చేసింది. ఒక మనీ లాండరింగ్ కేసుపై విచారణలో భాగంగా ఈ దాడులు చేసింది. అయితే, ఈ దాడుల సందర్భంగా బెంగాల్ సీఎం మమతా బెనర్జీ హైడ్రామా నడిపారు. దాడులు జరుగుతున్న ఐ ప్యాక్ చీఫ్ ప్రతీక్ జైన్ ఇంటికి వెళ్లి ఈడీ కార్యకలాపాలకు అడ్డు తగిలారు. అంతేకాదు.. ప్రతీక్ జైన్‌కు సంబంధించిన ల్యాప్‌టాప్, ఇంకొన్ని కీలక డాక్యుమెంట్లు తీసుకెళ్లారు. అక్కడ్నుంచి ఐప్యాక్ ఆఫీసుకు వెళ్లారు. అక్కడ కూడా ఈడీ దాడుల్ని అడ్డుకుని, ఇంకొన్ని డాక్యుమెంట్లు తీసుకుని మమత వెళ్లిపోయారు. దీనిపై అభ్యంతరం వ్యక్తం చేసిన ఈడీ సుప్రీంకోర్టును ఆశ్రయించింది. ఈ కేసు విచారణ సందర్భంగా మమత తీరును సుప్రీం కోర్టు తప్పుబట్టింది.మమత విచారణకు అడ్డు తగలడం మంచి పరిణామం కాదని వ్యాఖ్యానించింది. "కేంద్ర దర్యాప్తు సంస్థ కార్యకలాపాలకు ఒక రాష్ట్ర సీఎం అడ్డుతగులుతారా..? దీనికి పరిష్కారం ఏంటి..మరో సీఎం కూడా ఇలాగే చేస్తే పరిస్థితి ఏంటి.. దీనికి పరిష్కారం ఉన్నప్పుడు మేం సరైన రీతిలో స్పందించాల్సిందే" అని కోర్టు వ్యాఖ్యానించింది. కోర్టు వ్యాఖ్యలపై మమత, పశ్చిమ బెంగాల్ ప్రభుత్వ తరపు లాయర్ శ్యామ్ దివాన్ స్పందిస్తూ దీనిపై కౌంటర్ అఫిడవిట్ దాఖలుకు సమయం కావాలన్నారు. అయితే, ఈడీ తరపు న్యాయవాది తుషార్ మెహతా దీన్ని ఖండించారు.

## ఇరాన్ వార్ వ్యతిరేకించిన అధికారికి ట్రంప్ షాక్..

# వైట్ హౌస్ కీలక నిర్ణయం..



అమెరికా :ఇరాన్ :ఇరాన్ ఇజ్రాయెల్ తో కలిపి అమెరికా చేపట్టిన యుద్ధం ప్రారంభమై మూడు వారాలు గడుస్తున్నా ఇప్పటికీ ఫలితం లభించలేదు. మరోవైపు ఈ యు ద్ధంపై అమెరికాలో సైతం వ్యతిరేకత పెరు గుతోంది. ఈ నేపథ్యంలో ఇరాన్ వార్ ను వ్యతిరేకిస్తూ అమెరికా ఉగ్రవాద నిరోధక దళం చీఫ్ జో కెంట్‌తాజాగా తన పదవికి రాజీనామా చేశారు. ఈ రాజీనామా అమె రికాతో పాటు పలు దేశాల్లో చర్చనీయా ంశంగా మారింది. ట్రంప్ విధానాల్ని సొంత అధికారులే వ్యతిరేకిస్తున్నారని ఇరాన్ కూడా ట్వీట్లు చేస్తోంది.ఈ నేపథ్యంలో వైట్ హౌస్ నష్టనివారణ చర్యలకు దిగింది. జో కెంట్ రాజీనామా వ్యవహారంపై స్పందించడంతో పాటు దీనిపై విచారణకు సైతం ఆదేశించింది. ఇరాన్ వార్ ఆపరేషన్స్ లో ఆయన పాత్ర లేదని స్పష్టం చేయడంతో పాటు, ప్రభుత్వంలో ఎక్కడైనా సమా చారం లీక్ అయిందేమో గుర్తించేందుకు అంతర్గత విచారణ జరుగుతోందని ప్రకటించింది. ఇరాన్ పై దాడుల తర్వాత ట్రంప్ సర్కార్ పై అంతర్గత విభేదాలపై ప్రశ్నలు తలెత్తిన నేపథ్యంలో వైట్ హౌస్ నిర్ణయం ప్రాధాన్యం సంతరించుకుంది.అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు సంబంధం లేదని స్పష్టం చేశారు.




# ఏపీలో మరో కొత్త పథకం ప్రారంభం పూర్తి వివరాలివే.

అమరావతి :ఏపీలో కూటమి సర్కార్ మరో కొత్త పథకాన్ని ఇవాళ ప్రారంభించింది. రాష్ట్రంలో ఇప్పటికే మహిళలకు స్త్రీ శక్తి పథకం ద్వారా ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్న ప్రభుత్వం.. ఇవాళ దివ్యాంగశక్తి పథకం ద్వారా దివ్యాంగులకు సైతం ఈ అవకాశం కల్పించేందుకు సిద్ధమైంది. ఇందులో భాగంగా ఇవాళ సీఎం చంద్రబాబు దివ్యాంగశక్తి పథకాన్ని ప్రారంభించారు. ఆర్టీసీ బస్సుల్లో దివ్యాంగులకు ఉచిత ప్రయాణం అందించేలా దివ్యాంగశక్తి పథకాన్ని కూటమి ప్రభుత్వం అమల్లోకి తెచ్చింది .ఇవాళ మంగళగిరి బస్టాండ్ వద్ద ఈ పథకాన్ని సీఎం చంద్రబాబు మంత్రి నారా లోకేష్, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ప్రారంభించారు. మంగళగిరి బస్టాండ్ నుంచి పాత మంగళగిరి రూట్ లో వీరు బస్సు ప్రయాణం చేశారు. రోడ్డుకు ఇరువైపులా ఉన్న ప్రజలకు అభివాదం చేసుకుంటూ ముందుకు



సాగారు. దివ్యాంగులతో మాట్లాడుతూ వారి కష్టసుఖాలు తెలుసుకుంటూ పల్లె వెలుగు బస్సులో వారితో పాటు ప్రయాణించారు. డాన్ బాస్కో స్కూల్ మీదుగా డోలాస్ నగర్, ప్రకాశ్ నగర్, నులకపేట, ఉండవల్లి సెంటర్ మీదుగా పెనుమాక బస్టాప్ కు బస్సు చేరుకుంది.

ఈ పథకం ద్వారా ఏపీఎస్ఆర్టీసీ లోని సిటీ ఆర్డినరీ, మెట్రో ఎక్స్ ప్రెస్, పల్లెవెలుగు, అల్ట్రా పల్లెవెలుగు, ఎక్స్ ప్రెస్ బస్సుల్లో దివ్యాంగులకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించనున్నారు. 21 కేటగిరీల్లో 40 శాతం కంటే ఎక్కువ వైకల్యం కలిగిన దివ్యాంగులకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పిస్తూ పథకం అమలు చేయబోతున్నారు. దివ్యాంగులకు వారి సహాయకులతో కలిపి 12.76 లక్షల మంది లబ్ధిదారులకు ప్రయోజనం కల్పించేలా ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్నారు. ఈ పథకం కోసం ఏటా రూ.207 కోట్ల రూపాయలు ఖర్చు చేయనున్నారు.

## శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది వేడుకలు .



**పెద్దపల్లి/గోదావరిఖని, మార్చి 18,**
ప్రభుత్వ డిగ్రీ కళాశాల గోదావరిఖని నందు తెలుగు విభాగం వారి ఆధ్వర్యంలో ముందస్తుగా ఉగాది వేడుకలను జరిగాయి. ఈ వేడుకలలో కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ జై కిషన్ ఓజా పాల్గొని మాట్లాడుతూ ఈ పరాభవ నామ సంవత్సరంలో అహంకారాన్ని జయిస్తూ, సత్సంకల్పలతో ముందుకు సాగితే జీవితం సార్ధకం అవుతుందని విద్యార్థులకు కొత్త సంవత్సరంలో నూతన ఆశలతో , ఉత్సాహంతో, చదువులో రాణించాలని కోరుతూ విద్యార్థులందరికీ పరాభవ నామ సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఉగాది పండుగ వేడుకలలో భాగంగా ముగ్గుల పోటీలు మరియు క్విజ్ పోటీలను నిర్వహించి విజేతలను ప్రకటించారు. తెలుగు విభాగం పంచాంగ శ్రవణాన్ని అందరికీ వినిపించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ జై కిషన్ ఓజా తెలుగు విభాగం అధ్యాపకులు డా.సతీష్ , సమత అధ్యాపక, అధ్యాపకేతర విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# మధున పోచమ్మ దేవాలయంలో మొదటి వార్షికోత్సవ పూజలు

**= ఉగాది ముందు అమావాస్య రోజున అమ్మవారికి బోనాలను సమర్పించిన భక్తులు**









**పెద్దపల్లి/గోదావరిఖని, మార్చి18,**
మార్కండేయ కాలనీలో శ్రీ మదున పోచమ్మ తల్లి దేవాలయము మొదటి వార్షికోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బుధవారం స్థానిక రాజేశ్ థియేటర్ ముందున్న మధున పోచమ్మ దేవాలయం కమిటీ నేతృత్వంలో అమ్మవారికి బోనాలను సమర్పించారు. అమ్మవారికి అభిషేకం, గణపతి పూజ, స్వస్తి పుణ్యాహవాచనము, మండప ఆరాధన, అమ్మవారి మూల మంత్ర హోమం కార్యక్రమం, బలిహరణ, ఆశీర్వాదము, తీర్థ ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధి గా నగర మేయర్ మహంకాళి స్వామి పాల్గొని కొబ్బరికాయ కొట్టి పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. స్థానిక కార్పొరేటర్ సాగి సంతోష్ రావు , ఆలయ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన పూజ కార్యక్రమంలో పలువురు మాట్లాడారు. మధున పోచమ్మ అమ్మవారిని గ్రామ దేవత గా కొలుస్తుంటారని, గ్రామాన్ని దుష్టశక్తుల నుండి రక్షించడానికి, అలాగే వ్యాధుల నుండి కాపాడే శక్తి గా ఈ అమ్మవారిని పూజిస్తారన్నారు. శ్రీ మదున పోచమ్మ తల్లి దేవాలయము నిర్మించి సంవత్సర కాలం గడిచిన సందర్భంగా అమ్మవారి ప్రథమ వార్షికోత్సవము నిర్వహించడం జరిగిందని అన్నారు. ప్రజలందరూ బాగుండాలని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ శ్రేణులు గుంపుల తిరుపతి, జటంగుల రవి, గుంపుల శ్రీను, చేరాల సతీష్, సత్యం, ఒజ్జ రాజయ్య, అడప శ్రీనివాస్, మల్లన్న, కాంగ్రెస్ నాయకులు లింగస్వామి, తిప్పారపు శ్రీనివాస్, నాగండ్ల రవీందర్ కాలనీవాసులు,మహిళలు పాల్గొన్నారు.

# అమృత్ మిత్ర గా బూర్గుల అనిత

**=. అభినందించిన మేయర్ మహంకాళి స్వామి, కమిషనర్ అరుణశ్రీ**





**పెద్దపల్లి/ గోదావరిఖని, మార్చి 18,**
దేశ రాజధాని న్యూ ఢిల్లీ లో ఇటీవల నిర్వహించిన అమృత్ మిత్ర మహోత్సవ్ లో రామగుండం నగర పాలక సంస్థ నుండి ప్రాతినిధ్యం వహించిన బూర్గుల అనిత ను రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి , అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు, కమిషనర్ జె. అరుణ శ్రీ అభినందించారు. యాభయ్ తొమ్మిదవ డివిజన్ మార్గదర్శి స్లమ్ సమాఖ్య లో భాగమైన శ్రీ సరస్వతి మహిళా పొదుపు సంఘం సభ్యురాలు బూర్గుల అనిత అమృత్ మిత్ర గా ఎంపికై గత కొంత కాలంగా దుర్గానగర్ అమృత్ పార్క్ లో పనిచేస్తున్నారు. ఈ నెల 13 న న్యూ ఢిల్లీ భారత మండపంలో నిర్వహించిన అమృత్ మిత్ర మహోత్సవ్ లో పాల్గొనడానికి తెలంగాణ రాష్ట్రంలోని మున్సిపల్ కార్పొరేషన్ ల నుండి ఐదుగురిని నామినేట్ చేయగా అందులో రామగుండం నగర పాలక సంస్థ నుండి అనిత కు అవకాశం లభించింది. న్యూ ఢిల్లీ వెళ్ళి వచ్చిన అనిత మర్యాద పూర్వకంగా బుధవారం మేయర్ , కమిషనర్ లను కలిశారు. ఈ సంధర్భంగా ఇతర స్వశక్తి మహిళలకు అనిత ఆదర్శంగా నిలిచిందని మేయర్ , కమిషనర్ లు ప్రశంసించారు . మహిళలు ఊరికే ఇంట్లో కూర్చోకుండా తమ నైపుణ్యాలను , ప్రతిభ ను మెరుగు పర్చుకుంటూ ఉపాధి పొంది ఆర్థికంగా బలోపేతం కావాలని అన్నారు. ఆశక్తి ఉన్న మహిళలకు అమృత్ మిత్రలు గా ఎంపిక చేసి ఉపాధి కల్పించి ప్రోత్సాహిస్తున్నామని అన్నారు.

# ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలి

**=. ఎమ్మార్వో కార్యాలయం వద్ద ఆందోళన వినతిపత్రం ఇచ్చిన బిజెపి**

ఇప్పటి వరకు ఏ ఒక్కటి అమలు





**పెద్దపల్లి/ గోదావరిఖని, మార్చి 18,**
రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని, అలాగే నియోజకవర్గ పరిధిలో ఉన్న ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ భారతీయ జనతా పార్టీ నాయకులు రామగుండం ఎమ్మార్వో కు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమం బీజేపీ మండల అధ్యక్షులు ఊరగొండ అపర్ణ మరియు గుండెబోయిన భూమయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. బీజేపీ రామగుండం ఇంచార్జ్ కందుల సంధ్యారాణి పాల్గొని వినతిపత్రాన్ని ఎమ్మార్వో కు అందజేశారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు అనేక హామీలు ఇచ్చిందని, అయితే రెండు సంవత్సరాలు గడిచినా వాటిలో కాలేదని విమర్శించారు. ముఖ్యంగా యువతకు జాబ్ క్యాలెండర్, నిరుద్యోగ భృతి, వృద్ధాప్య, వితంతు మరియు దివ్యాంగులకు పెన్షన్లు, కళ్యాణ లక్ష్మి, పేదలకు గృహ నిర్మాణ పథకం, రైతులకు రైతు భరోసా, భూ సమస్యల పరిష్కారం వంటి హామీలు ఇప్పటికీ అమలు కాలేదని పేర్కొన్నారు. మండలంలో రైతులు తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, రైతు భరోసా సమయానికి అందకపోవడంతో అప్పులపై ఆధారపడాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. అలాగే అర్హులైన వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులకు ఆసరా పెన్షన్లు అందడం లేదని, పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను వెంటనే ఆమోదించాలని డిమాండ్ చేశారు. పేదలకు గృహ నిర్మాణ పథకం కింద ఇళ్లు మంజూరు ప్రక్రియ ఆలస్యం అవుతుందని, భూభారతి రెవెన్యూ సదస్సుల్లో ఇచ్చిన దరఖాస్తులు ఇంకా పరిష్కారం కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. వాటిని తక్షణమే పరిష్కరించి ప్రజలకు న్యాయం చేయాలని కోరారు.
అదనంగా గ్రామాల్లో పారిశుద్ధ్యం, మౌలిక సదుపాయాలు, వీధి దీపాల వంటి సమస్యలు అధికంగా ఉన్నాయని, వాటిపై వెంటనే చర్యలు తీసుకోవాలని ఎమ్మార్వో ను కోరుతూ వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు ముసుకుల భాస్కర్ రెడ్డి, సుల్వ లక్ష్మీనరసయ్య,కోడూరి రమేష్, మాదరబోయిన రాకేష్,రామగిరి నరేష్, పాకాల నరసింహారెడ్డి, ఎల్తూరి సరిత,ఎల్తూరి రాజయ్య,అంకరి భరత్,ఆకునూరి రమేష్, కొమురవెల్లి విశ్వనాథ్,ఇరుగు రాళ శివ, ఆలకుంట మహేష్, గోగుల రమేష్,సాయి, తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం ప్రెస్ క్లబ్‌ను రాష్ట్రంలోనే అగ్రగామిగా తీర్చిదిద్దుతా

**అంతోటి శ్రీనివాస్, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు**
**-భారతదేశపు తొలి సంపాదకులు, విలేకరుల చిత్రపటాల ఆవిష్కరణ**






**ఖమ్మం, మార్చి 18మంచితనం జర్నలిస్ట్ ఖమ్మం :**
ఖమ్మం ప్రెస్ క్లబ్‌లో టిడబ్ల్యూజెఎఫ్ (హెచ్ 2843) ప్రెస్ క్లబ్ అధ్యక్షులు అంతోటి శ్రీనివాస్ ఆధ్వర్యంలో భారతదేశపు తొలి సంపాదకులు, విలేకరుల చిత్రపటాల ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించినారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షులు, కార్పొరేటర్ నాగండ్ల దీపక్ చౌదరి ముఖ్య అతిథిగా హాజరై చిత్రపటాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ ప్రాంగణం జర్నలిస్టుల గౌరవానికి ప్రతీకగా నిలిచింది. చిత్రపటాల ఆవిష్కరణ అనంతరం నాగండ్ల దీపక్ చౌదరి మాట్లాడుతూ, సమాజంలో జర్నలిస్టుల పాత్ర అపారమని, ప్రజాస్వామ్య పరిరక్షణలో వారు కీలక పాత్ర పోషిస్తారని పేర్కొన్నారు. తొలి తరం జర్నలిస్టులు ఎటువంటి ప్రయోజనాలు ఆశించకుండా సమాజ హితం కోసం పనిచేసిన త్యాగధనులని కొనియాడారు. జర్నలిస్టుల సంక్షేమానికి సంబంధించిన డిమాండ్లు వారి హక్కుగా , వాటి పరిష్కారానికి తాను కట్టుబడి ఉంటానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి నానబాల రామకృష్ణ మాట్లాడుతూ, అంతోటి శ్రీనివాస్ నాయకత్వంలో ప్రెస్ క్లబ్ అభివృద్ధి దిశగా ముందుకు సాగుతోందని, యూనియన్‌లను సమన్వయం చేస్తూ ప్రెస్ క్లబ్ ప్రతిష్టను పెంచుతున్న తీరు అభినందనీయం అని పేర్కొన్నారు. పర్యావరణ పరిరక్షణ, ప్రెస్ నోట్ క్లబ్ వార్షికోత్సవం, మహిళా దినోత్సవ కార్యక్రమాలు వంటి పలు సేవా కార్యక్రమాల ద్వారా ప్రెస్ క్లబ్‌కు ప్రత్యేక గుర్తింపు తీసుకువచ్చారని తెలిపారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షులు అంతోటి శ్రీనివాస్ మాట్లాడుతూ, ఖమ్మం ప్రెస్ క్లబ్‌ను రాష్ట్రంలోనే ఆదర్శవంతమైన మోడల్ ప్రెస్ క్లబ్‌గా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని స్పష్టం చేశారు. తాను ప్రెస్ క్లబ్ బాధ్యతలు చేపట్టిన తర్వాత, అత్యంత ఘనంగా ప్రెస్ క్లబ్ 24వ వార్షికోత్సవ వేడుకలు నిర్వహించామని, సీనియర్ పాత్రికేయులు మోత్కూరి వెంకటేశ్వర్లును స్మరించుకున్నామని, మొక్కలు నాటే కార్యక్రమం, మహిళా జర్నలిస్టులకు సన్మాన కార్యక్రమం, ప్రఖ్యాత జర్నలిస్టుల చిత్రపటాలతో ప్రెస్ క్లబ్బుకు వన్నె తెచ్చామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టి.డబ్ల్యూ.జె.ఎఫ్.హెచ్ 2843 జిల్లా కోశాధికారి అరవపల్లి నగేష్, టీబీజేఏ జిల్లా అధ్యక్షులు వందనపు సామ్రాట్ గుప్త,కుంభం రవికుమార్, జిల్లా సంయుక్త కార్యదర్శి, టీబీజేఏ నగర అధ్యక్షుడు వి.ఆర్.ఎమ్. వెంకట్, కప్పల మధు, మొగిలి నాగేశ్వరరావు, నల్లా రాకేష్, వెలిగొండ వెంకట్, ఓరుగంటి కిరణ్, షేక్ మీరా, ఎర్ర రాజేంద్రప్రసాద్, చల్లగొండ సతీష్, కందరబోయిన నాగకృష్ణ,పాగ యోనా, వేములకొండ రమేష్, మామిడాల వీరబాబు, యే లిశెట్టి రామకృష్ణ, గరిపెల్లి మహేష్, పోయిలబోయిన శ్రీను, వంగ పవన్ గౌడ్, లింగాల రామ్మూర్తి గౌడ్, మద్దెల చెన్నప్ప, చిన్నంశెట్టి రాంబాబు, వందనపు సామ్రాట్ గుప్తా తదితరులతో పాటు పెద్ద సంఖ్యలో జర్నలిస్టులు, యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

## చికిత్స పొందుతున్న జర్నలిస్టుకు టీయూడబ్ల్యూజే హెచ్ 143 ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం



**మంచితనం జర్నలిస్ట్ ఇబ్రహీంపట్నం:**
ఇబ్రహీంపట్నంలో ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై లిమ్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న బిగ్ టీవీ రిపోర్టర్ ముచ్చర్ల నగేష్ కు నియోజకవర్గ టీయూడబ్ల్యూజే హెచ్ 143 ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నం సీఐ మహేందర్ రెడ్డి 25 వేలు,బిఆర్ఎస్ యువజన విభాగం నియోజకవర్గ అధ్యక్షులు జెర్కోని రాజు 10 వేలు,జర్నలిస్టులు 30 వేలు మొత్తం కలిపి 65 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం బాధితున్ని పరామర్శించి ఆరోగ్య పరిస్థితి ప్రమాదం జరిగిన తీరును అడిగి తెలుసుకొని త్వరగా కోలుకోవాలని ఈ సందర్భంగా వారు ఆకాంక్షించారు. బాధితున్ని పరామర్శించిన వారిలో సీనియర్ జర్నలిస్టు జిల్లా నాయకులు సాక్షి చందేశ్వర్,నియోజకవర్గ అధ్యక్షులు సూరమోని సత్య నారాయణ,జిల్లా నాయకులు వరికుప్పల అశోక్,చెరుకూరి రాజు,చెరుకూరి మహేందర్,సూరమోని బాబు,హనుమంతు సుదర్శన్,రాఘవేందర్,పల్లపు విజయ్,కుమార్,రామచందర్,నరేందర్,నరేందర్ రెడ్డి,భూ చక్రం గౌడ్,మహేష్ చారి ఉన్నారు.

# గాయపడ్డ జర్నలిస్టుకు ఆర్థిక సహాయం

**-అందజేసి గొప్ప మనసు చాటుకున్న జెర్కోని రాజు**

**మంచితనం జర్నలిస్ట్ ఇబ్రహీంపట్నం :**
ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి లిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బిగ్ టివి రిపోర్టర్ ముచ్చర్ల నగేష్ కు ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ 5వ వార్డ్ కౌన్సిలర్ జెర్కోని మమత రాజు 10 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేసి తన గొప్ప మనసును చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో సూరమోని సత్యనారాయణ,వరికుప్పల అశోక్,చెరుకురి రాజు,వీర ప్రవీణ్,చింతకింది వీరేష్,మాదాసు శ్రీరామ్,సోప్పరి కరుణాకర్,నేనావత్ జలంధర్,ప్రవిణ్ నాయక్,తదితరులు ఉన్నారు.



# బీసీల సంక్షేమానికి రూ. 20 వేల కోట్లు కేటాయించాలి

**: మాజీ మంత్రి తలసాని డిమాండ్**



హైదరాబాద్ : జనాభా లో 50 శాతం ఉన్న బీసీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ ప్రకారం బీసీల సంక్షేమానికి ప్రభుత్వం ఈ బడ్జెట్ లో రూ. 20 వేల కోట్లు కేటాయించాలని మాజీమంత్రి, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ తలసాని శ్రీనివాస్ యాదవ్ ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం జరిగిన అసెంబ్లీ సమావేశాలలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఇప్పటికే రెండు బడ్జెట్ అయిపోయాయని అన్నారు.ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలు రూ. 10 వేల కోట్ల వరకు ఉన్నాయని, వెంటనే వాటిని ప్రభుత్వం చెల్లించాలని కోరారు. ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిల కారణంగా అనేకమంది విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. విదేశాలలో ఉన్నత విద్యను అభ్యసించే బీసీ విద్యార్థులకు ఆర్థిక సహాయం అందించేందుకు జ్యోతిరావు పూలే ఓవర్సీస్ కార్యక్రమాన్ని కేసీఆర్ తీసుకొచ్చారని, ఆ పథకం క్రింద అర్హులైన విద్యార్థులకు వెంటనే నిధులు విడుదల చేయాలని కోరారు.కాంగ్రెస్ పార్టీ బీసీ వర్గాలను చిన్నచూపు చూస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేస్తామని ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. అసెంబ్లీలో బిల్లు పెడితే చట్టబద్ధత రాదని, కేంద్ర ప్రభుత్వం 9 వ షెడ్యూల్ లో చేరిస్తేనే చట్టబద్ధత వస్తుందన్న విషయాన్ని ప్రభుత్వం పట్టించుకోలేదని ఆరోపించారు.ఢిల్లీలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహిస్తే పార్టీ అగ్రనేతలు సోనియాగాంధీ, మల్లిఖార్జున ఖర్గే, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలు హాజరుకాకపోవడం బీసీల పట్ల వారికి ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనం అన్నారు. బీసీ సమస్యల పై కాంగ్రెస్ పార్టీలోని బీసీ వర్గాలకు చెందిన మంత్రులు, ఎమ్మెల్యేలు కూడా ఇబ్బందులకు గురవుతున్నారని పేర్కొన్నారు.

# యూరియా యాప్ పేరుతో ప్రభుత్వం రైతులను వేధిస్తోంది : మాజీ మంత్రి వేముల

హైదరాబాద్ : కాంగ్రెస్ సర్కారు యూరియా యాప్ పేరుతో రైతులను వేధిస్తున్నదని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి అన్నారు. మంగళవారం అసెంబ్లీలో మాట్లాడిన ఆయన.. యూరియా కోసం రైతులు పడుతున్న ఇబ్బందులను వివరించారు. రాష్ట్రంలో 50 శాతం మంది రైతుల దగ్గర స్మార్ట్‌ఫోన్‌లు లేవని, ఇక స్మార్ట్ ఫోన్‌లు ఉన్న 50 శాతం మందిలో కూడా 50 శాతం మందికి యాప్‌ను ఎలా ఉపయోగించాలో తెలియదని అన్నారు.

ఇలా మొత్తంగా 75 శాతం మంది రైతులు యూరియా యాప్‌తో ఇబ్బందులు పడుతున్నారని వేముల ప్రశాంత్‌రెడ్డి చెప్పారు. వారంతా మీ సేవా కేంద్రాలకు పోయి యూరియా బుక్ చేయించుకోవాల్సి వస్తున్నదని తెలిపారు. ఆ తర్వాత మరో రోజు వెళ్లి యూరియా తెచ్చుకోవాల్సి వస్తుందని అన్నారు. ఇలా రెండు రోజులు సమయం రైతుకు వృథా అవుతున్నదని చెప్పారు. ఇక ఒక దఫాలో 5 బస్తాల కంటే ఎక్కువ యూరియా ఇవ్వడంలేదని స్పీకర్ దృష్టికి తీసుకొచ్చారు.దాంతో మూడు నాలుగు ఎకరాల్లో మక్క పంట వేసిన రైతు మూడు దఫాల్లో రెండేసి రోజుల చొప్పున మొత్తం ఆరు రోజులు యూరియా కోసం తిరగాల్సి వస్తున్నదని చెప్పారు. మండలానికి ఒక్క కేంద్రంలో మాత్రమే యురియా ఇస్తుండటంతో చాలా గ్రామాల రైతులు ఎక్కువ దూరం వెళ్లాల్సి వస్తుందని అన్నారు. కాబట్టి మండలానికి ఒక్కచోట మాత్రమే కాకుండా ఎక్కువచోట్ల



యూరియా కేంద్రాలను ఏర్పాటు చేయాలన్నారు. దఫాకు 5 బస్తాల పరిమితిని ఎత్తేసి, రైతు వేసిన పంటకు ఎంత యూరియా అవసరమో అంతా ఒకేసారి ఇవ్వాలన్నారు.

# అందమైన అమ్మాయిలు, ఆంటీలతో మాట్లాడండి అని యాడ్స్.. అవి తీయటి మాటలు కాదు..

హైదరాబాద్ : "ఒంటరిగా ఉన్నారా? ఇంకెందుకు ఆలస్యం.. ఈ యాప్ ఇన్‌స్టాల్ చేసుకోండి. అందమైన అమ్మాయిలు, ఆంటీలతో సరదాగా మాట్లాడండి. మీ రంగు, రూపంతో మాకు పనిలేదు." అంటూ మీ మొబైల్‌లో యాడ్స్ వస్తున్నాయా? ఒక్క క్లిక్‌తో మీ జీవితం ప్రమాదంలో పడొచ్చు జాగ్రత్త! సోషల్ మీడియాలో ఇబ్బడిముబ్బడిగా కనిపిస్తున్న ఈ యాడ్స్ వెనుక ఉన్నది తీయటి మాటలు కాదు.. నిలువునా దోచేసే సైబర్ కేటుగాళ్ల ఉచ్చు అని హైదరాబాద్ సీపీ సజ్జనార్ హెచ్చరించారు. యువత ఒంటరితనాన్ని ఆసరాగా చేసుకుని నేరగాళ్లు పన్నుతున్న హనీట్రాప్ ఇది అని పేర్కొన్నారు.ఈ వీడియోల్లో ఆకర్షణీయంగా కనిపిస్తున్న అమ్మాయిలు నిజం కాదు. అవన్నీ ఏఐ సాయంతో సృష్టించిన వీడియోలు అని సజ్జనార్ స్పష్టం చేశారు. మాయమాటలకు బుట్టలో పడి వారు




సూచించిన యాప్‌లను ఇన్‌స్టాల్ చేసుకుంటే ముప్పు కొనితెచ్చుకున్నట్లే అని హెచ్చరించారు. ఆ లింక్ ద్వారా యాప్ డౌన్‌లోడ్ చేసుకోగానే, మీ ఫోన్‌లోని కాంటాక్ట్స్, గ్యాలరీ మొత్తం వారి అధీనంలోకి వెళ్లిపోతాయని తెలిపారు. ఇక రాత్రిపూట సరదాగా మాట్లాడుదమని వీడియో కాల్ చేస్తే.. అవతలి వైపు న్యూడ్ వీడియోలు ప్లే చేసి, స్క్రీన్‌పై ఉన్న మీ ముఖాన్ని రికార్డ్ చేస్తారని పేర్కొన్నారు. ఆ తర్వాత దాన్ని మార్ఫింగ్ చేసి, మీ కాంటాక్ట్ లిస్ట్‌లోని బంధుమిత్రులకు పంపుతామంటూ బ్లాక్‌మెయిలింగ్ సెక్స్‌టార్షన్ కు దిగుతారని చెప్పారు. పరువు పోతుందన్న భయంతో వారు అడిగినంత ఇచ్చుకుంటూ పోతే మీ బ్యాంకు ఖాతాలు ఖాళీ అవ్వడం ఖాయమని అన్నారు.

యూట్యూబ్, ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్ తదితర సామాజిక మాధ్యమాల్లో ఇలాంటి మోసపూరిత ప్రకటనలు ఇస్తున్న వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని సజ్జనార్ స్పష్టం చేశారు. ఆన్‌లైన్‌లో ఎవరూ మీకు ఊరికే స్నేహితులు కారు.. ఆ ఆకర్షణ వెనుక మీ డబ్బు, పరువు సూచించారు.

# ఉగాది పండుగ సందర్భంగా తెలంగాణభవన్‌లో పంచాంగ శ్రవణం




హైదరాబాద్ : తెలుగు నూతన సంవత్సరం ఉగాది పర్వదినం సందర్భంగా రేపు (మార్చి 19న) బీఆర్ఎస్ పార్టీ కేంద్ర కార్యాలయమైన తెలంగాణ భవన్‌లో పూజా కార్యక్రమం, పంచాంగ శ్రవణం నిర్వహించనున్నారు. రేపు ఉదయం 10 గంటలకు ఈ పంచాంగ శ్రవణ కార్యక్రమం ఉంటుంది.వేదపండితులు పూజా కార్య క్రమం నిర్వహించిన అనంతరం అందరికీ ఆశీర్వ చనాలు అందించనున్నారు. ఈ కార్య్ర కమంలో బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, పార్టీ సీనియర్ నాయకులు పాల్గొ ననున్నారు.

# హనుమకొండలో తండ్రీకూతుళ్లు సజీవదహనం.. అల్లుడే హంతకుడా



హనుమకొండ: హనుమకొండ జిల్లాలో ఘోరం జరిగింది. అనుమానాస్పద రీతిలో తండ్రి, కుమార్తె సజీవదహనమై కనిపించారు. కాజీపేట మండలం కడిపికొండ రాజీవ్ గృహకల్పలో బుధవారం తెల్లవారుజామున 4 గంటలకు ఈ ఘటన చోటుచేసుకుంది.

వివరాల్లోకి వెళ్తే.. మృతులను రాజశేఖర్ (54), రాజశ్రీ (24)గా గుర్తించారు. కాగా, రాజశ్రీకి 2023లో ప్రవీణ్ అనే యువకుడితో వివాహం జరిగింది. వీరికి ఒక పాప, బాబు కూడా ఉన్నారు. అయితే కుటుంబ కలహాల కారణంగా ప్రవీణ్.. వారిద్దరి ఒంటిపై డీజిల్ పోసి నిప్పు పెట్టినట్లుగా అనుమానిస్తున్నారు. స్థానికుల ఫిర్యాదుతో సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలిని పరిశీలించారు. వేలిముద్రలు, ఇతర ఆధారాలను పోలీసులు సేకరించారు. ఇక ప్రవీణ్‌ను కూడా అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు.

# రోడ్డున పడుతున్న గిగ్ వర్కర్లు, ప్రత్యామ్నాయంగా

హైదరాబాద్ :గ్యాస్ కొరత ఉపాధి దెబ్బ తీస్తోంది. గ్యాస్ సిలిండర్ల కొరత పెరిగింది. దీని కారణంగా చిన్న హోటళ్లు, ధాబాలు, క్లౌడ్ కిచెన్లు తమ కార్యకలాపాలు తగ్గించుకోవాల్సి రావడంతో ఫుడ్ డెలివరీ ఆర్డర్లు గణనీయంగా పడిపోయాయి. ఒకటేమిటీ ... చిన్న బండ్ల వ్యాపారాల నుండి పెద్ద రెస్టారెంట్ల వరకు పొట్టపోషించుకునే కార్మికుల పరిస్థితి దుర్భరంగా మారింది. స్విగ్గీ, జొమాటో లాంటి సంస్థ ల్లో పనిచేసే డెలివరీ ఏజెంట్ల దినసరి ఉపాధికి తీవ్ర ముప్పు వాటిల్లింది.గ్యాస్ కొరతతో దాబాలు, క్యాటరింగ్ సేవలు, స్ట్రీట్ ఫుడ్ వ్యాపారాలు ఎక్కడికక్కడ నిలిచిపోవడంతో ఫుడ్ ఆర్డర్లు ఏకంగా 50-60 శాతం మేర పడిపోయాయి. రోజుకు 30 ఆర్డర్లు డెలివరీ చేస్తూ ఉపాధి పొందే ఏజెంట్లకు, ఇప్పుడు కనీసం 5 నుంచి 10 ఆర్డర్లు కూడా రావడం గగనంగా మారింది. అన్ని రంగాల జీవనోపాధులు గ్యాస్ సిలిండర్ల దెబ్బకు కుదేలవుతున్నాయి. హోటళ్లలో వంటలు తగ్గడంతో జొమాటో, స్విగ్గీ వంటి ప్లాట్‌ఫారమ్‌లలో ఆర్డర్లు తగ్గిపోయాయి. గతంలో రోజుకు 30 నుంచి 40 ఆర్డర్లు చేసేవారికి ఇప్పుడు 20 కూడా రావడం లేదని డెలివరీ సిబ్బంది చెబుతున్నారు. గంటల తరబడి యాప్ కోసం వేచి ఉండాల్సిన పరిస్థితి ఏర్పడిందని వారు వాపోతున్నారు. ఆర్డర్లు రాకపోతే డెలివరీ తగ్గుతుంది. దాని ప్రభావం వారి జీతాలపై పడుతుంది.ఈ సంక్షోభం డెలివరీ కార్మికులతో పాటు క్లౌడ్ కిచెన్లలో పనిచేసే ఉద్యోగులు, వీధి వ్యాపారుల జీవనాధారాన్ని కూడా ప్రభావితం చేస్తోంది. కొందరు ఇండక్షన్ స్టవ్‌లు, ఎలక్ట్రిక్ కుక్కర్లు వంటి ప్రత్యామ్నాయాలను ఆశ్రయిస్తున్నప్పటికీ పెరిగిన విద్యుత్ బిల్లులు భారంగా మారుతున్నాయి. కట్టెల పొయ్యిలు పెడదామన్నా.. ఇప్పుడు కట్టెల ధరలు ఆకాశాన్నంటుతున్నాయి.. కరెంటు పొయ్యిలు వాడదామంటే పెరిగే కరెంటు బిల్లు తలుచుకుంటేనే గుండె గుభేలుమం ొందంటూ ఉద్యోగులు, వ్యాపారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కార్మికులను ఆదుకునేందుకు తక్షణమే జోక్యం




చేసుకోవాలని కోరుతూ యూనియన్ ప్రతినిధులు కేంద్ర కార్మిక శాఖకు లేఖ రాశారు. స్విగ్గీ, జొమాటో లాంటి ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్‌లు ఉపాధి కోల్పోయిన డెలివరీ ఏజెంట్లకు తక్షణ పరిహారంగా రూ. 10,000 చెల్లించాలి. ఏజెంట్ల వర్క్ ఐడీలపై 3 నెలల పాటు మారటోరియం విధించాలి. 'సామాజిక భద్రతా కోడ్-2020'
కింద గిగ్ వర్కర్లందరికీ పూర్తిస్థాయి కవరేజీ కల్పించాలని అభ్యర్థించారు.

# పీక్కు తింటున్న పెద్దపులి.. అర్ధరాత్రి వేట

జగిత్యాల:జగిత్యాల జిల్లాలో గత 25 రోజులుగా సాగుతున్న 'పులి' వేటలో ఎట్టకేలకు ఒక కీలక మలుపు చోటుచేసుకుంది. అటవీ ప్రాంత సరిహద్దు గ్రామాల్లో పశువుల మీద దాడి చేస్తున్న ఆ క్రూర మృగం.. చివరకు అటవీశాఖ ఏర్పాటు చేసిన ట్రాప్ కెమెరాలకు చిక్కింది. కొడిమ్యాల మండలం గంగారం తండా సమీపంలో పెద్దపులి సంచరిస్తున్న దృశ్యాలు రికార్డు కావడంతో, ఇప్పటివరకు కేవలం ప్రచారమే అనుకున్న స్థానికులు ఇప్పుడు భయంతో వణికిపోతున్నారు.

గంగారం తండాలో వరుసగా పశువులపై దాడులు చేస్తూ.. లేగదూడను, సుడి ఆవును చంపేసిన ఘటనలతో అటవీ అధికారులు అప్రమత్తమయ్యారు. పులి కదలికలను కనిపెట్టేందుకు వ్యూహాత్మకంగా అడుగులు వేశారు. పులి దాడి చేసిన ప్రదేశంలోనే సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి, చనిపోయిన ఆవు మృతదేహాన్ని అక్కడే వదిలేశారు. అధికారులు



ఊహించినట్లుగానే.. అర్ధరాత్రి 12:30 గంటల సమయంలో ఆకలితో ఉన్న పెద్దపులి అక్కడికి చేరుకుంది. నిశ్శబ్దంగా వచ్చి చనిపోయిన ఆవు మాంసాన్ని తింటున్న దృశ్యాలు కెమెరాలో స్పష్టంగా నిక్షిప్తమయ్యాయి.

ఇన్నాళ్లూ అడుగు జాడలను బట్టి పులి అని భావించిన అధికారులకు, ఇప్పుడు దృశ్యరూపంలో ఆధారాలు లభించడంతో అధికారికంగా ధృవీకరించారు. "పెద్దపులి సంచారం వాస్తవమే.. ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలి" అని అటవీశాఖ ఉన్నతాధికారులు మీడియా ముఖంగా హెచ్చరించారు. ముఖ్యంగా గంగారం తండా, దాని పరిసర గ్రామాల ప్రజలు రాత్రి వేళల్లో ఒంటరిగా బయటకు రావొద్దని, పొలాల వద్దకు వెళ్లేటప్పుడు గుంపులుగా వెళ్లాలని సూచించారు. గ్రామాల్లో డప్పు చాటింపు వేయించి ప్రజలను అప్రమత్తం చేస్తున్నారు.పెద్దపులి సంచారం ఖరారు కావడంతో ఇప్పుడు దాన్ని సురక్షితంగా పట్టుకుని అడవిలోకి పంపడమే అధికారుల ముందున్న ప్రధాన సవాలు. ఇందుకోసం ప్రత్యేక బృందాలను రంగంలోకి దించారు. మరిన్ని చోట్ల కెమెరా ట్రాప్‌లను పెంచడంతో పాటు, అవసరమైతే బోన్లు ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. పులి ఒకే చోట స్థిరంగా ఉండకుండా తన స్థానాన్ని సవాలుగా మారింది.

# సమ్మె నోటీసు వేళ బిగ్ డెసిషన్

హైదరాబాద్ :తెలంగాణ ఆర్టీసీ తాజాగా తీసుకున్న నిర్ణయం పైన చర్చ మొదలైంది. ఉద్యోగులు కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేయించుకుంటే ప్రత్యేక ప్రోత్సాహకం కింద ప్రత్యేక ఇంక్రిమెంట్ ఇప్పటివరకూ ఇస్తున్నారు. ఇప్పుడు దానిని నిలిపివేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు అధికా రులు. ఇకపై తెలంగాణ ఆర్టీసీలో ఉద్యోగులకు కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేయించు కున్నప్పటికీ ప్రత్యేకంగా ఏవిధమైన బెనిఫిట్ ఉండదు. గతంలోనే ప్రభుత్వం ఇటువంటి ఇంక్రిమెంట్స్ నిలిపివేసింది. అయితే, ఆర్టీసీ కార్పొరేషన్ కావడంతో ఇక్కడ ఇప్పటివరకూ అది అమలులోకి రాలేదు. తాజాగా ప్రభుత్వ నిబంధనలకు సమానంగా కార్పొరేషన్ లోని నిబంధనలు కూడా ఉండాలనే విధానంలో భాగంగా టీజీఎస్ ఆర్టీసీ ఈ నిర్ణయం తీసుకుంది. ఒక్కరు లేదా ఇద్దరు పిల్లలు పుట్టిన తరువాత స్టెరిలైజేషన్ చేయించుకుంటే ఉద్యోగులు లేదా వారి జీవిత భాగస్వాములకు పర్సనల్ సాలరీ రూపంలో ప్రత్యేక ఇంక్రిమెంట్ ఇచ్చేవారు.అయితే, రాష్ట్ర ప్రభుత్వం 1998లోనే




ఈ పథకాన్ని నిలిపివేసింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఈ పథకం నిలిపివేసినా.. ఇప్పటికీ విభజన తరువాత కూడా దీనిని టీజీఎస్ ఆర్టీసీ కొనసాగిస్తూ వస్తోంది. ప్రభుత్వం అమలు చేస్తున్న విధానంలో వైరు ధ్యాలను తొలగించడం లక్ష్యంగా ఈ తాజా నిర్ణయం తీసుకున్నట్లు అధికారులు చెబుతున్నారు. సవరించిన ఉత్త ర్వుల ప్రకారం, మార్చి 17, 2026న లేదా ఆ తర్వాత కుటుంబ నియంత్రణ ప్రక్రియలు చేయి ంచుకునే ఉదో ్యగులు ఇకపై ఈ ప్రోత్సాహక ఇంక్రిమెంట్ కు అర్హులు కారు.కోసం ఇంక్రిమెంట్ స్పష్టం చేసారు.

మంచితనం
MANCHITANAM JOURNALIST DAILY
దినపత్రిక

# వివేకా హత్యకు అసలు కారణం అదే.. తేల్చేసిన షర్మిల-ముందే చెప్పారు



**అమరావతి, మార్చి 18:** మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి గుండెపోటుతో చనిపోయారని చెప్పింది ఆయన కుమార్తె సునీతారెడ్డే అంటూ కడప ఎంపీ అవినాష్ రెడ్డి మాట్లాడటం దారుణమని పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల మండిపడ్డారు. సునీత చంద్రబాబు కోసం ఆరాటపడుతున్నారని అనడం అన్యాయమన్నారు. డబ్బు, పలుకుబడి ఉందన్న అహంకారంతో ఈ కేసు నుంచి తప్పించుకోవాలని చూస్తున్నారని విమర్శించారు. వివేకా చనిపోయిన రోజున 7 గంటల నుంచే సాక్షి టీవీలో ఆయన గుండెపోటు వార్తల్ని ప్రసారం చేశారన్నారు. హైదరాబాద్ లో ఉన్న తాను, సునీత ఈ వార్త చూసి షాక్ కు గురయ్యామని తెలిపారు. పులివెందులలో స్థానికంగా ఉన్న అవినాష్ రెడ్డికే ఇది గుండెపోటు అని చెప్పే అవకాశం ఉంటుంది కానీ, తనకు గానీ, సునీతకు కానీ ఉండదని షర్మిల గుర్తుచేశారు. రక్తపు మడుగులో వివేకా శవం ఉన్నప్పుడు గుండెపోటు అని చెప్పే అవకాశం ఉండదన్నారు. పోస్టుమార్టం జరగకపోతే ప్రయోజనం సాక్షికే తప్ప దూరంగా ఉన్న సునీతకు ఎలాంటి ప్రయోజనం లేదన్నారు. సాక్షి టీవీలో వివేకా గుండెపోటుతో మరణించారన్న వార్త ఎందుకు ప్రసారం చేసిందో భారతీరెడ్డి, అవినాష్ రెడ్డి సమాధాన చెప్పలేదన్నారు. వివేకానందరెడ్డి బతికిలేడన్న ఇంగితం కూడా లేకుండా ఆయన వ్యక్తిగత జీవితంపై వైసీపీ సోషల్ మీడియాలో ప్రచారాలు చేస్తున్నారన్నారు. వివేకాకు ఇంకో భార్య, కొడుకు ఉండొచ్చు కానీ, వాళ్లు ఎలా బతకాలనేది ఆయన ఎప్పుడో నిర్ణయించారన్నారు. ఇప్పుడు అవినాష్ రెడ్డి వాళ్లు ఎందుకు చంపి ఉండకూడదని ప్రశ్నిస్తున్నారని, కానీ వివేకా బతికి ఉంటేనే వాళ్లకు లాభమన్నారు. ఎందుకంటే అప్పటికే వివేకా ఆస్తుల్ని సునీత పేరు మీదే రాసేశారన్నారు. ఆయన పేరు మీద ఏమీ లేవన్నారు. వివేకా చనిపోతే రెండో కుటుంబానికి నష్టమే తప్ప లాభం లేదన్నారు. వివేకా హత్యను ఆయన అల్లుడు కమ్ బామ్మర్ది అయిన రాజశేఖర్ మీదే నిందలు వేస్తున్నారని, ఆయన ఎలాంటి వాడో అందరికీ తెలుసన్నారు. వివేకా హత్య తర్వాత ఆయనది గుండెపోటు కాదు, సీబీఐ దర్యాప్తు కావాలని కోరిందీ జగన్మోహన్ రెడ్డి అని, సీఎం అయ్యాక సీబీఐ దర్యాప్తు అక్కర్లేదు, నేను వేసే సిట్ సరిపోతుందనీ చెప్పిందీ ఆయనే అన్నారు. అవినాష్ పై సీబీఐ దర్యాప్తు చేయిస్తే ఆయన బీజేపీలో చేరిపోతాడని చెప్పిందీ జగనే అన్నారు. అప్పటి నుంచీ సునీత కోర్టుకు వెళ్లి సీబీఐ దర్యాప్తు చేయించిందన్నారు. హత్యలో అవినాష్ రెడ్డి పాత్ర లేకుండా సునీత దంపతుల పాత్ర ఉంటే సీబీఐకి ఆధారాలు ఎందుకు దొరకలేదన్నారు. సీబీఐ అన్ని ఆధారాలు అవినాష్ మీదే ఎందుకు సీబీఐ సేకరించిందని ప్రశ్నించారు. జగన్ ఐదేళ్లు సీఎంగా ఉండి వివేకానుహత్య చేయించారని చెప్తున్న సునీత భర్తకు వ్యతిరేకంగా ఒక్కసాక్ష్యం కూడా ఎందుకు బయటపెట్టలేదన్నారు.

# ప్రతి బీజేపీ కార్యాలయంలో ఉగాది వేడుకలు.. పీవీఎన్ మాధవ్ ఆదేశం

**అమరావతి, మార్చి 18:** ఉగాది పర్వదినం సందర్భంగా పార్టీ శ్రేణులకు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ దిశానిర్దేశం చేశారు. టెలికాన్ఫరెన్స్ ద్వారా నేతలు, కార్యకర్తలతో మాట్లాడిన ఆయన.. రాష్ట్రవ్యాప్తంగా అన్ని బీజేపీ కార్యాలయాల్లో ఉగాది వేడుకలు ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. ప్రతి కార్యాలయంలో పురోహితులను పిలిపించి పూజా కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. పంచాంగ శ్రవణం తప్పనిసరిగా జరగాలని ఆయన ఆదేశించారు.

ప్రతి జిల్లాలోని ముఖ్యమైన గ్రామ దేవతలను పార్టీ నాయకులు సందర్శించాలని మాధవ్ సూచించారు. గ్రామ దేవతలకు పార్టీ తరఫున సంప్రదాయబద్ధంగా సారె సమర్పించే కార్యక్రమాన్ని చేపట్టాలన్నారు. డప్పు వాయిద్యాలతో





ఊరేగింపు నిర్వహించి స్థానిక ప్రజలతో కలిసి ఈ వేడుకలు జరపాలని ఆదేశించారు. కొత్త అమావాస్య, ఉగాది సందర్భంగా నిర్వహించే ఈ కార్యక్రమాలను పార్టీ శ్రేణులు.. ప్రజలతో మమేకమై చేయాలని పీవీఎన్ మాధవ్ పేర్కొన్నారు.

# భారీ ఈదురు గాలులు, పిడుగులు పడే ఛాన్స్



**అమరావతి, మార్చి 18:** వేసవి ఎండలతో ఉక్కిరిబిక్కిరి అవుతున్న ఆంధ్రప్రదేశ్ ప్రజలకు వాతావరణ శాఖ చల్లని కబురు చెప్పింది. గల్ఫ్ ఆఫ్ మన్నార్ నుంచి దక్షిణ అంతర కర్ణాటక వరకు తమిళనాడు మీదుగా సముద్ర మట్టానికి 0.9 కి.మీ ఎత్తులో అల్పపీడన ద్రోణి విస్తరించి ఉండటంతో రాష్ట్రవ్యాప్తంగా వాతావరణం మారిపోయింది. దీని ప్రభావంతో రానున్న మూడు రోజుల పాటు కోస్తాంధ్ర, రాయలసీమ ప్రాంతాల్లో మోస్తరు నుండి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అధికారులు వెల్లడించారు. తాజా వాతావరణ పరిస్థితుల దృష్ట్యా వాతావరణ కేంద్రం అత్యంత కీలకమైన 'రెడ్ అలర్ట్' జారీ చేసింది. ముఖ్యంగా పశ్చిమ గోదావరి, ఏలూరు, ఎన్టీఆర్ మరియు కృష్ణా జిల్లాల్లో రాగల కొన్ని గంటల్లో తీవ్రమైన ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. కొన్ని చోట్ల వడగళ్ల వాన పడే ప్రమాదం ఉందని, గంటకు 50 నుండి 60 కిలోమీటర్ల వేగంతో బలమైన ఈదురు గాలులు వీస్తాయని అధికారులు హెచ్చరించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, చెట్ల కింద లేదా బహిరంగ ప్రదేశాల్లో ఉండవద్దని సూచించారు. ఉత్తర, దక్షిణ కోస్తా ఆంధ్రప్రదేశ్ మరియు యానాంలో రాబోయే మూడు రోజులు వాతావరణం ఇలా ఉండనుంది: ఈరోజు: కొన్ని చోట్ల తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు కురుస్తాయి. 30–50 కి.మీ వేగంతో ఈదురు గాలులు వీస్తాయి. రేపు: వర్షాల ఉధృతి పెరగనుంది. అనేక ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన జల్లులు పడతాయి. గాలుల వేగం గంటకు 60 కి.మీ వరకు చేరవచ్చు. రాయలసీమలోనూ వానలు.. తగ్గుముఖం పట్టనున్న ఉష్ణోగ్రతలు

కోస్తా తీరంతో పాటు రాయలసీమలోనూ రేపు (గురువారం) అనేక చోట్ల వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం తెలిపింది. ఈ వర్షాల ప్రభావంతో రాష్ట్రవ్యాప్తంగా గరిష్ట ఉష్ణోగ్రతలు 2 నుండి 4 డిగ్రీల వరకు తగ్గే అవకాశం ఉంది. దీనివల్ల ఎండల వేడి నుంచి ప్రజలకు తాత్కాలికంగా ఉపశమనం లభించనుంది. అయితే మూడు రోజుల తర్వాత మళ్లీ ఉష్ణోగ్రతలు క్రమంగా పెరిగే అవకాశం ఉందని అధికారులు పేర్కొన్నారు.

# మాజీ మంత్రి కతారి ఈశ్వర్ ఇంట్లో చోరీ... పోలీసుల దర్యాప్తు



**కృష్ణా జిల్లా, మార్చి 18:** మాజీ మంత్రి కతారి ఈశ్వర్ కుమార్ ఇంట్లో చోరీ జరిగింది. ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఇంటి తాళం పగులగొట్టి దుండగుడు చోరీకి తెగబడ్డాడు. కతారి భార్య మధురిమ రెండు రోజుల క్రితం హైదరాబాద్ వెళ్లి బుధవారం తిరిగి ఇంటికి వచ్చారు. ఇంట్లో వస్తువులన్నీ చిందరవందరగా పడి ఉండటాన్ని గమనించారు. దీంతో ఇంట్లో చోరీ జరిగినట్లు గుర్తించారు. చోరీలో వంశపారంపర్యంగా వస్తున్న సుమారు 10 కిలోల వెండి వస్తువులు, పూజా సామాగ్రి అపహరణకు గురయ్యాయని తెలుస్తోంది.

వెంటనే గుడివాడ వన్‌టౌన్ పోలీసులకు మధురిమ ఫిర్యాదు చేశారు. పోలీసులు అక్కడకు చేరుకుని క్లూస్ టీంకు సమాచారం అందించారు. రంగంలోకి దిగిన క్లూస్ టీం ఆధారాలు సేకరించే పనిలో ఉన్నారు. కతారి ఈశ్వర్ కుమార్ వ్యాపారం రీత్యా హైదరాబాద్, బెంగళూరులో ఉంటున్నారు. చోరీపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# శ్రీవారి భక్తులకు గుడ్ న్యూస్ చెప్పిన టీటీడీ

**తిరుమల, మార్చి 18:** కలియుగ దైవం శ్రీవేంకటేశ్వర స్వామి వారి దర్శనం కోసం వేచి చూస్తున్న భక్తులకు టీటీడీ గుడ్ న్యూస్ చెప్పింది. జూన్ నెలకు సంబంధించిన దర్శన టికెట్లు, వివిధ ఆర్జిత సేవలు, వసతి గదుల కోటాను విడుదల చేసేందుకు తేదీలను టీటీడీ ఖరారు చేసింది. వేసవి సెలవుల రద్దీని దృష్టిలో పెట్టుకుని శ్రీవారి భక్తులు ముందస్తుగా ప్లాన్ చేసుకునేలా టీటీడీ ఈ షెడ్యూల్‌ను రూపొందించింది. అధికారిక వెబ్ సైట్ ద్వారా మాత్రమే ఈ టికెట్లు బుక్ చేసుకోవాలని భక్తులకు అధికారులు స్పష్టం చేశారు. జూన్ నెల కోటా టికెట్లు.. తేదీలు.. ఈ రోజు.. మార్చి 18వ తేదీ ఉదయం 10 గంటలకు తిరుమల తిరుపతి దేవస్థానం ఆన్‌లైన్‌లో టికెట్లు విడుదల చేయనున్నారు. మార్చి 21వ తేదీ ఉదయం 10 గంటలకు ఆన్‌లైన్‌లో ఆర్జిత సేవా టికెట్లు.. కల్యాణోత్సవం, ఊంజల్ సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకార సేవ, జ్యేష్ఠాభిషేకం టికెట్లు విడుదల చేస్తారు. అదే రోజు మధ్యాహ్నం 3.00 గంటలకు వర్చువల్ సేవలు, వాటి దర్శన స్లాట్లకు సంబంధించిన కోటా విడుదల కానున్నాయి. మార్చి 23వ తేదీ ఉదయం 10 గంటలకు అంగ ప్రదక్షిణ టోకెన్ల



కోటా.. అలాగే అదే రోజు ఉదయం 11.00 గంటలకు శ్రీవాణి ట్రస్టు దర్శన టికెట్ల కోటా విడుదల చేస్తారు. మధ్యాహ్నం 3.00 గంటలకు.. వయోవృద్ధులు, దివ్యాంగులు, దీర్ఘకాలిక వ్యాధులు ఉన్న వారు ఉచిత ప్రత్యేక దర్శన టోకెన్ల కోటాను టీటీడీ ఆన్‌లైన్‌లో విడుదల చేయనుంది. మార్చి 24వ తేదీ ఉదయం 10.00 గంటలకు టీటీడీ ఆన్‌లైన్‌లో ప్రత్యేక ప్రవేశ దర్శన టికెట్ల కోటా విడుదల చేయనుంది. ఆ రోజు మధ్యాహ్నం 3.00 గంటలకు తిరుమలలో గదుల కోటాను ఆన్‌లైన్‌లో విడుదల చేయనుంది. శ్రీవారి వెబ్‌సైట్ ద్వారా ఆర్జిత సేవలు, దర్శన టికెట్లు బుక్ చేసుకోవాలని భక్తులను టీటీడీ కోరింది.

# కన్నీళ్లు తెప్పిస్తున్న దృశ్యం

## ఆక్సిజన్ సాయంతో పరీక్ష రాసిన విద్యార్థి

**ప్రకాశం జిల్లా:** అది ఒక పదో తరగతి పరీక్షా కేంద్రం. విద్యార్థులంతా తమ భవిష్యత్తు కోసం పెన్నులు పట్టుకుని సిద్ధమవుతున్నారు. కానీ, అందరి మధ్యలో ఒక విద్యార్థి మాత్రం ప్రాణవాయువు కోసం ఆక్సిజన్ మాస్క్ ధరించి, పక్కనే సిలిండర్ పెట్టుకుని కనిపిస్తున్నాడు. అతడి ఊపిరితిత్తులు మొరాయిస్తున్నా.. తన గమ్యం వైపు అడుగులు వేస్తున్న ఆ దృశ్యం చూసి అక్కడి వారు కన్నీళ్లు పెట్టుకున్నారు. ప్రకాశం జిల్లా కొత్తపట్నానికి చెందిన కౌశిక్ అనే విద్యార్థి సాగిస్తున్న ఈ 'అక్షర సమరం' ఇప్పుడు అందరినీ కదిలిస్తోంది. కొత్తపట్నంకు చెందిన కౌశిక్ గత కొంతకాలంగా ఊపిరితిత్తుల సంబంధిత తీవ్రమైన వ్యాధితో బాధపడు తున్నాడు. సొంతంగా గాలి పీల్చుకోవడం కూడా అతడికి భారమైపోయింది. డాక్టర్లు పరీక్షించి 'ఊపిరితిత్తుల మార్పిడి' ఒక్కటే మార్గమని తేల్చి చెప్పారు. అయితే, ఇందుకు ఏకంగా 50 లక్షల రూపాయల వరకు ఖర్చవుతుందని పేర్కొన్నారు. రెక్కాడితే గానీ




డొక్కాడని ఆ పేద కుటుంబానికి అంత ఆర్థిక స్తోమత లేదు. ప్రాణం ఎప్పుడు ఏమవుతుందో తెలియని స్థితిలో ఉన్నా.. చదువుకోవాలనే ఆ విద్యార్థి ఆశ మాత్రం చావలేదు.

పదో తరగతి పరీక్షలు తన జీవితానికి కీలకమని భావించిన కౌశిక్, అనారోగ్యాన్ని సాకుగా చూపి వెనకడుగు వేయలేదు. తండ్రి సాయంతో ఆక్సిజన్ సిలిండర్‌ను వెంట తెచ్చుకుని, ముఖానికి ఆక్సిజన్ మాస్క్ తగిలించుకుని పరీక్షా కేంద్రానికి చేరుకున్నాడు. ఊపిరి పీల్చుకోవడం కష్టమవుతున్నా, పెన్ను పట్టుకుని ఒక్కో అక్షరాన్ని తన ఆశయంగా మార్చుకుని రాశాడు. పరీక్షా హాలులో పక్కనే ఉన్న ఆక్సిజన్ సిలిండర్.. అతడి ప్రాణానికే కాదు, చదువుపై అతడికున్న తిరుగులేని పట్టుదలకు నిదర్శనంగా నిలిచింది. కౌశిక్ పట్టుదలను చూసి విద్యాశాఖ అధికారులు, స్థానికులు అభినందిస్తున్నా.. అతడిని వేధిస్తున్న అనారోగ్యం మాత్రం ఆందోళన కలిగిస్తోంది. ఆ 50 లక్షల రూపాయలు సమకూరితేనే ఈ అక్షర యోధుడు పూర్తిస్థాయిలో ప్రాణాలతో బయటపడగలడు. ఆ చిన్నారి ప్రాణాన్ని కాపాడి, అతడి చదువుల కల నెరవేర్చడానికి దాతలు ముందుకు

రావాలని కౌశిక్ తల్లిదండ్రులు కన్నీళ్లతో వేడుకుంటున్నారు. విద్యార్థి రాసింది కేవలం పరీక్ష మాత్రమే కాదు..

మృత్యువుపై పోరాటం చేస్తూ రాసిన విజయాక్షరమాల ఇది.

# సంవత్సరంలో ఒక సారే దక్కే అరుదైన దర్శనం..ముహూర్తం



**తిరుమల:** తిరుమలలో భక్తుల రద్దీ సాధారణంగా ఉంది. వరుస సెలవుల కారణంగా రద్దీ మరింత గా పెరిగే అవకాశం ఉంది. ఉగాది, శ్రీరామ నవమి సందర్భంగా శ్రీవారి ఆలయంలో ఆస్తానాలను నిర్వహించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఇక, జూన్ నెలకు సంబంధించిన దర్శనం... వసతి టికెట్లను ఈ రోజు నుంచి విడుదల చేస్తున్నారు. కాగా.. శ్రీవారి ఆలయంలో మలయప్ప స్వామికి ఏటా జ్యేష్ఠ మాసంలో జ్యేష్ఠా నక్షత్రానికి ముగిసేలా మూడురోజులపాటు జ్యేష్ఠాభిషేకాలు నిర్వహిస్తారు. ఏడాదికి ఒక్కసారే నిర్వహించే ఈ ప్రత్యేక ఉత్సవ ముహూర్తం.. భక్తులకు బుకింగ్ గురించి టీడీడీ వివరాలు వెల్లడించింది. తిరుమల శ్రీనివాసుని ఆలయంలో ఏటా మూడు రోజులపాటు జరిగే జ్యేష్ఠాభిషేకానికి ప్రత్యేక ప్రాధాన్యత ఉంది. ప్రాచీన కాలం నుంచి తరతరాలుగా ఎన్నో రకా ల అభిషేకాదులతో అలరారే శ్రీవారి, దేవతా ఉత్సవమూర్తులు అరిగిపోకుండా, కళాకాంతులు తరిగిపోకుండా పరిరక్షణ చేసే ఉత్తమ మైన ఉత్సవమే శ్రీవారి జ్యేష్ఠాభిషేకం. ఈ ఏడాది జ్యేష్ఠాభిషేక ఉత్సవాలు జూన్ 26 న మొదలై 28 తో పూర్తి కానున్నాయి. పరమ పవి త్రంగా భావించే ఈ జ్యేష్ఠాభిషేకం వేళ భక్తులకు ఈ అరుదైన ఉత్సవం సంపంగి ప్రదక్షి ణంలోని కల్యాణ మండపంలో నిర్వహిస్తారు. ఇందుకు సంబంధించి భక్తులకు ప్రత్యేకంగా టోకెన్లు జారీ చేస్తున్నారు. ఇందుకు సంబంధించి ఈ నెల 21వ తేదీన ఆన్ లైన్ లో విడుదల చేయనున్నారు. దీంతో... శ్రీవారి ఆలయంలో జూన్ 20వ తారీఖున నిర్వహించే ఆర్జితసేవలైన తిరుప్పావడ, వసంతోత్సవ సేవలను రద్దు చేసారు. అదే విధంగా జూన్ 21వ తేదిన నిజపాద దర్శనం, జూన్ 22న కల్యాణోత్సవం, ఊంజల్‌సేవ, ఆర్జి బ్రహ్మోత్సవంను రద్దు చేస్తూ నిర్ణయించారు. తరతరాలుగా అభిషేకాదులతో అత్యంత ప్రాచీన ములైన శ్రీ స్వామివారి ఉత్సవమూర్తులు అరిగి పోకుండా పరిరక్షించే నిమిత్తం ఏర్పాటుచేసిన ఉత్సవమే ఇది. కాగా, ఈ ఉత్సవాల్లో మొదటిరోజు శ్రీ మలయప్పస్వామివారికి ఉన్న బంగారు కవచాన్ని తీసివేసి, హోమాలు అభిషేకాలు పంచామృత స్నపన తిరుమ ంజనాదులు నిర్వహించిన తర్వాత శ్రీ స్వామివారికి వజ్రకవచం అలంకరించి పురవీధుల్లో ఊరేగిస్తారు. యథాప్రకారంగా రెండవరోజు ముత్యాల కవచ సమర్పణచేసి ఊరేగిస్తారు. మూడవరోజు కూడ తిరుమంజనాదులు పూర్తిచేసి, బంగారు కవచాన్ని సమర్పించి ఊరేగింపు చేస్తారు.

# 'దివ్యాంగ శక్తి' పథకంపై మంత్రి అచ్చెన్నాయుడు ఆసక్తికర వ్యాఖ్యలు

**శ్రీకాకుళం, మార్చి 18:** రాష్ట్రంలో దివ్యాంగుల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యమిస్తోందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. ఇటీవల ప్రారంభించిన 'దివ్యాంగ శక్తి' పథకం ద్వారా దివ్యాంగులు ఆర్టీసీ బస్సులలో ఉచితంగా ప్రయాణిస్తూ ఎంతో లబ్ధిపొందు తున్నారన్నారు. చరిత్రలో దివ్యాంగులకు ఎప్పుడు మేలు జరిగినా అది సీఎం చంద్రబాబు నాయకత్వంలోనే సాధ్యమైందని మంత్రి అచ్చెన్నాయుడు గుర్తు చేశారు.

ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ.. 'దివ్యాంగులకు సమాజంలో ప్రత్యేక గౌరవం తీసుకురావడమే ప్రభుత్వ లక్ష్యం. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం.. ఆగస్టు 15న ప్రారంభించిన 'స్త్రీ శక్తి' పథకం అద్భుత విజయాన్ని అందుకుంది. అదే బాటలో ఇప్పుడు 'దివ్యాంగ శక్తి' సూపర్ హిట్ అవుతుంది. ఇప్పటివరకు దాదాపు 150 కోట్ల మంది మహిళలు ఆర్టీసీ బస్సులలో ఉచితంగా



ప్రయాణించారంటే ఈ పథకం ఎంతటి ఘన విజయం సాధించిందో అర్థం చేసుకోవచ్చు. రాష్ట్రంలో మొత్తం 12.70 లక్షల మంది దివ్యాంగులు ఉండగా.. ప్రస్తుతం 2 లక్షల మంది మాత్రమే పాస్‌లు కలిగి ఉన్నారు. శ్రీకాకుళం జిల్లాలో సుమారు 42 వేల మంది దివ్యాంగులు ఉన్నారు. వారందరికీ పాస్‌లు అందేలా చర్యలు తీసుకుంటాం. ఇందుకోసం బస్ స్టేషన్లలో ప్రత్యేక డ్రైవ్ లు నిర్వహించి, వంద శాంతం మందికి పాస్‌లు అందజేసేలా ప్రక్రియను సరళీకరణ చేస్తాం' అని అన్నారు.


TGTEL/25/A4111
మంచితనం
జర్నలిస్ట్ MANCHITANAM JOURNALIST DAILY దినపత్రిక
గురువారం,
మార్చి 19 2026



# ఫ్లైట్ బుకింగ్ లో భారీ మార్పులు



**న్యూఢిల్లీ:** విమానయాన రంగంలో భారీ మార్పులు చోటు చేసుకున్నాయి. ఈ మేరకు పౌర విమానయాన సంస్థలకు కేంద్రప్రభుత్వం తాజా ఆదేశాలు ఇచ్చింది. కనీసం 60 శాతం విమాన సీట్లను ఉచితంగా కేటాయించాలని సూచించింది. ఈ నిర్ణయం- విమాన ప్రయాణికులకు ఉపశ మనం కలిగించినట్టే. అదనపు ఛార్జీల భారం ప్రయాణికులపై ఉండదు. తాజా ఆదేశాలతో సివిల్ ఏవియేషన్ ఇండస్ట్రీలో మాత్రం ఆందోళనకర పరిస్థితులు నెలకొన్నాయి.కేంద్రం తీసుకున్న తాజా చర్యల వెనుక సీట్ల ఎంపిక ఛార్జీల కట్టడి ముఖ్య ఉద్దేశంగా కనిపిస్తోంది. బుకింగ్ లేదా వెబ్ చెక్-ఇన్ సమయాలలో సీట్ల కోసం వసూలు చేసే అధిక ధర విధానానికి ఇది తెరదిం చుతుంది. 60 శాతం సీట్లను ఉచితంగా ఉంచడం ద్వారా అందరికీ సమాన ప్రాధా న్యతను కల్పించినట్టవుతుంది. ప్రయా ణికుల అదనపు ఆర్థిక భారాన్ని తగ్గించినట్టవుతుంది. దీంతో పాటు పలు మార్పులు చేసింది పౌర విమానయాన మంౖ తిత్వ శాఖ.డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ ఆదేశాల మేరకు ఒకే పీఎన్ఆర్ కింద బుక్ చేసుకున్న ప్రయా ణికులను పక్కపక్క సీట్లలో కూర్చో బెట్టాలి. ఇది కుటుంబ సభ్యులు, గుంపుగా ప్రయాణాలు సాగించే వారికి అనుకూలం. వారికి మరింత సౌకర్యాన్ని కల్పించినట్టవుతుంది. పెంపుడు జంతువులు, క్రీడా/సంగీత పరికరాల రవాణాకు భద్రతా నిబంధనల మేరకు స్పష్టమైన, పారదర్శక విధానాలను ఎయిర్‌లైన్‌లు అనుసరించాలి. క్రికెట్, టెన్నిస్ వంటి కిట్స్, ఇతర క్రీడా సామాగ్రి, సంగీత వాయిద్య పరికరాలను పారదర్శకంగా, ప్రయాణికులకు అనుకూలమైన పద్ధతిలో రవాణా చేసే సౌలభ్యాన్ని ఎయిం లైన్స్‌ను కల్పించాలి. విమాన ఆలస్యం, రద్దు, ప్రవేశం నిరాకరణ సందర్భాలలో ప్రయా ణికులకు అదనపు ప్రయోజనాలను కూడా కల్పించేలా కేంద్రం తాజా ఆదేశాలను రూపొ ంచింది. దీనివల్ల ప్రయాణికులపై అదనపు భారాన్ని తగ్గించడంతో పాటు మరింత మెరుగైన ప్రయాణ సౌకర్యాన్ని కల్పిం చిన ట్టవుతుంది. ఈ ఆదేశాలన్నింటినీ కూడా విమానయాన సంస్థలు తమ ఫ్లైట్ బుకింగ్ వెబ్‌సైట్లు, యాప్‌లు, ఇతర ప్లాట్‌ఫామ్‌లు, ఎయి ర్‌పోర్ట్ కౌంటర్‌లలో ప్రముఖంగా ప్రదర్శి ంచాల్సి ఉంటుంది. ఇంగ్లీష్ తో పాటు ప్రాం తీయ భాషలలో కూడా వీటిని తప్ప నిసరిగా తెలియజేయాల్సి ఉంటుంది. ఎంక్వైరీ కౌంటర్ లల్లో కూడా మౌఖికంగా ప్రయా ణికులు వీటి గురించి అడిగినప్పుడు సిబ్బందికి.

# అమెరికా కిరాయి యుద్ధ వీరుడిని అరెస్టు చేసిన ఎవరితను



**అమెరికా :** భారత జాతీయ దర్యాప్తు సంస్థ చేపట్టిన ఒక మెరుపు దాడిలో.. హాలీవుడ్ యాక్షన్ సినిమాను తలపించేలా ఒక అంతర్జాతీయ ముఠా పట్టుబ డింది.అమెరికాకు చెందిన వివాదాస్పద యుద్ధ వీరుడు మాథ్యూ ఆరోన్ వాన్‌డైక్ సహా ఆరుగురు ఉక్రెయిన్ పౌరులను ఎన్ఐఏ అరెస్ట్ చేయడం ఇప్పుడు దేశవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తోంది.ఢిల్లీ, కోల్‌కతా,లక్నో విమానాశ్ర యాల్లో ఏకకాలంలో ఈ ఆపరేషన్ జరిగింది .భారత అంతర్గత భద్రతకు విఘాతం కలిగిం చేలా ఈశాన్య రాష్ట్రాల్లో ఉగ్రవాదులకు శిక్షణ ఇస్తున్నారనే ఆరోపణలపై ఒక అమెరికన్ మరియు ఆరుగురు ఉక్రెయిన్ జాతీయులను ఎన్ఐఏ అధికారులు అదుపులోకి తీసుకున్నారు. మార్చి 13న జరిగిన ఈ ఆపరేషన్‌లో కోల్‌కతాలో వాన్‌డైక్ దొరకగా, లక్నో, ఢిల్లీలలో ముగ్గురు చొప్పున ఉక్రెయిన్ పౌరులు పట్టుబ డ్డారు.ఎవరీ మాథ్యూ వాన్‌డైక్ఈ కేసులో అత్యంత కీలకమైన వ్యక్తి మాథ్యూ వాన్‌డైక్. ఈయన కేవలం డాక్యుమెంటరీ ఫిల్మ్ మేకర్ మాత్రమే కాదు.. ఒక అంతర్జాతీయ 'మెర్సెనరీ' (డబ్బు కోసం యుద్ధాల్లో పాల్గొనే సైనికు డు).2011 లిబియా అంతర్యుద్ధంలో భాగంగా గడ్డాఫీకి వ్యతిరేకంగా తిరుగుబాటు దళాల తరపున పోరాడి వార్తల్లో నిలిచారు.ఇరాక్‌లో ఐసిస్ ఉగ్రవాదులకు వ్యతిరేకంగా పోరాడటమే కాకుండా, సిరియా తిరుగుబాటు దళాలకు కూడా సహకరించారు. 2022లో రష్యా దాడి తర్వాత ఉక్రెయిన్ సైనికులకు, పౌరులకు అత్యాధునిక యుద్ధ తంత్రాలలో శిక్షణ ఇచ్చాడు.మిలిటెంట్లకు శిక్షణ: ఈశాన్య రాష్ట్రాల్లోని తిరుగుబాటు సంస్థలతో సంబంధం ఉన్న సాయుధ గ్రూపులకు వీరు శిక్షణ ఇస్తున్నట్లు ఎన్ఐఏ గుర్తించింది.డ్రోన్ వార్‌ఫేర్: ఐరోపా తెలుస్తోంది.

# విజయ్ కు బీజేపీ తాజా ఆఫర్.. సీఎం సహా-బయటపెట్టిన పార్టీ నేత






**తమిళనాడు:** తమిళనాడులో అసెంబ్లీ ఎన్నికలకు షెడ్యూల్ వచ్చేసింది. ఈసారి అధికార డీఎంకే కూటమికీ, విపక్ష అన్నాడీఎంకే-బీజేపీ కూటమితో పాటు రేసులో విజయ్ పార్టీ టీవీకే కూడా ఉంది. అయితే ఈ రేసును డీఎంకే-అన్నాడీఎంకే కూటముల మధ్య ముఖాముఖీగా మార్చేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తున్న బీజేపీ.. విజయ్ కు తెరవెనుక ఆఫర్లు ఇస్తోంది. అయితే వీటిపై మౌనంగా ఉంటూ చర్చలు సాగిస్తున్న ఆ పార్టీ నేతలు తాజాగా బయటపడుతున్నారు.
తమిళనాడు ఎన్నికల్లో పోటీ చేసేందుకు తమ పార్టీ అధినేత విజయ్‌కు ముఖ్యమంత్రి పదవితో పాటు 50 శాతం అసెంబ్లీ సీట్లను ఇస్తామని ఓ రాజకీయ పార్టీ ఆఫర్ చేసిందని టీవీకే ప్రధాన కార్యదర్శి ఆదవ్ అర్జున్ ప్రకటించారు. అయితే ఆ ప్రతిపాదనను విజయ్ తిరస్కరించినట్లు ఆయన స్పష్టం చేశారు. దీంతో ప్రస్తుతం టీవీకేతో చర్చలు జరుపుతున్న బీజేపీ యే ఈ ఆఫర్ ఇచ్చినట్లు తెలుస్తోంది. తమిళగ వెట్రి కజగం (టీవీకే) అధినేత విజయ్‌కు రెండున్నర సంవత్సరాల పాటు ముఖ్యమంత్రి పదవి, 50:50 నిష్పత్తిలో సీట్లు ఇస్తామని సదరు పార్టీ ముందుకు వచ్చిందని అర్జున్ తెలిపారు. పొత్తు చర్చలు జరిపిన ఆ పార్టీ పేరును మాత్రం ఆయన వెల్లడించలేదు.మరోవైపు తమ పార్టీ టీవీకేతో ఎలాంటి పొత్తు చర్చలు జరపడం లేదని అన్నాడీఎంకే ప్రధాన కార్యదర్శి ఎడప్పాడి కె పళనిస్వామి వెల్లడించారు. దీన్ని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు నైనార్ నాగేంద్రన్ కూడా సమర్థించారు. అధికార డీఎంకేను ఎదుర్కొనేందుకు బీజేపీ- టీవీకేతో పొత్తుకు ప్రయత్నించినట్లు ఊహాగానాల వేళ ఈ వ్యాఖ్యలు బయటికొచ్చాయి. నిన్న రాత్రి కొలత్తూర్‌లో జరిగిన టీవీకే సమావేశంలో అర్జున్ మాట్లాడుతూ, “విజయ్ ముఖ్యమంత్రి పదవి కోసం ఢిల్లీకి లొంగిపోయే వ్యక్తి కాదని, తమకు 50 నుంచి 90 సీట్ల వరకు అన్ని రకాల ఆఫర్లు వచ్చాయని తెలిపారు. విజయ్ కోరుకున్నదల్లా ముఖ్యమంత్రి పదవి కాదు, తమిళనాడు ప్రజల నమ్మకం మాత్రమే అన్నారు. టీవీకే ఒక బలమైన శక్తిగా ఎదుగుతుందని, అన్ని 234 నియోజకవర్గాల్లో పోటీ చేసి లౌకిక సామాజిక న్యాయ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయనుందని తెలిపారు. ఈ సందేశాన్ని తన క్రిస్టియన్, ముస్లిం స్నేహితులకు తెలియజేయాలనుకుంటున్నట్లు అర్జున్ పేర్కొన్నారు.

# మొజ్తాబా ఖమేనీని వెతికిపట్టుకుని అంతం చేస్తాం : ఇజ్రాయెల్ వార్నింగ్



**ఇరాన్ :** ఇరాన్ నూతన సుప్రీం లీడర్ అయతుల్లా మొజ్తాబా ఖమేనీ ఎక్కడ ఉన్నా వెతికి పట్టుకుని అంతం చేస్తామని ఇజ్రాయెల్ గట్టి హెచ్చరిక చేసింది. తమ దేశానికి ము ప్పుగా ఉన్నవాళ్లు ఎప్పు డూ తమ టార్గెట్‌లోనే ఉంటారని పేర్కొన ్నది. అయితే ప్రస్తుతం ఖమేనీ ఎక్కడు న్నారనే దానిపై తమవద్ద సమా చారం లేదని మీడియా అడిగిన ప్రశ్నకు సమా ధానం చెప్పింది .మొ జ్తాబా ఎక్కడున్నారన్న దానిపై మావద్ద ప్రస్తుతం సమాచారం లేదని, కానీ మా దేశానికి ముప్పుగా పరిణమించిన వారిని వెంబడించడం మాత్రం ఆపమని ఇరాన్ రక్షణ దళాల ప్రతినిధి ఎఫీ డెఫ్రిన్ అన్నారు. తమకు వ్యతిరేకంగా వ్యవహరించేవారు తమ నుంచి తప్పిం చుకో లేరని, వారిని తరిమి తరిమి అంతం చేస్తామని వ్యాఖ్యానించారు. ఎప్పుడు, ఎక్కడ అనేది ఇప్పుడే కచ్చితంగా చెప్పలేక పోయినా తమ టార్గెట్ మాత్రం మిస్ కాదని డెఫ్రిన్ వ్యాఖ్యా నించారు.ఇదిలావుంటే అమెరికా, ఇజ్రాయెల్ బలగాలఖండించింది.

# చైనా వెళ్తున్న రష్యా ఆయిల్ ట్యాంకర్.. దారి మళ్లి భారత్‌కు ప్రయాణం




**న్యూఢిల్లీ:** చైనాకు క్రూడ్ ఆయిల్ రవాణా చేస్తున్న రష్యా ఆయిల్ ట్యాంకర్ అనూహ్యంగా దారి మళ్లింది. భారత్ వైపు అది వేగంగా ప్రయాణిస్తున్నది. ఇరన్ యుద్ధం వల్ల ఏర్పడిన ఇంధన సంక్షోభం నేపథ్యంలో రష్యా చమురు దిగుమతులను భారత్ రెండు రెట్లు పెంచడంతో ఈ పరిణామం జరిగింది. షిప్ ట్రాకింగ్ డేటా ప్రకారం 'ఆక్వా టైటాన్' అనే రష్యా చమురు నౌక జనవరి చివరలో బాల్టిక్ పోర్ట్‌లో క్రూడ్ ఆయిల్ లోడ్ చేసుకున్నది. చైనాలోని రిజావో పోర్టులో అన్‌లోడింగ్ కోసం బయలుద ేరింది.కాగా, అమెరికా- ఇజ్రాయెల్‌తో యుద్ధం నేపథ్యంలో హోర్ముజ్ జలసంధిపై ఇరాన్ ఆంక్షలు విధించింది. దీంతో ప్రపంచవ్యాప్తంగా ఇంధన సంక్షోభం ఏర్పడింది. ఈ నేపథ్యంలో రష్యా నుంచి చమురు కొనుగోలుకు భారత్‌కు అమెరికా అనుమతి ఇచ్చింది.మరోవైపు దేశంలో ఇంధన సంక్షోభం నేపథ్యంలో రష్యా చమురు దిగుమతులను భారత్ రెండు రెట్లు పెంచింది. ఈ పరిణామాల నేపథ్యంలో చైనా వైపు వెళ్తున్న రష్యా ఆయిల్ ట్యాంకర్ 'ఆక్వా టైటాన్' దారి మళ్లింది. దక్షిణ చైనా సముద్రంలో యూ టర్న్ తీసుకున్నది. భారత్ వైపు వేగంగా ప్రయాణిస్తున్నది. మార్చి 21న న్యూ మంగళూరుకు చేరుకోనున్నది.కాగా, మరో రష్యా ట్యాంకర్ కూడా భారత్ వైపు తన మార్గాన్ని మార్చుకున్నది. కజఖ్ సీపీసీ బ్లెండ్ ముడి చమురును రవాణా చేస్తున్న సూయజ్‌మాక్స్ నౌక 'జౌజౌ ఎన్' భారత పశ్చిమ తీరంలోని సిక్కాను తన గమ్యస్థానంగా సూచిస్తున్నది. మార్చి 25న ఇది అక్కడకు చేం ుకుంటుందని షిప్ ట్రాకింగ్ డేటా ద్వారా తెలుస్తున్నది.అయితే ఇటీవల రష్యా ముడి చమురును చైనాకు రవాణా చేస్తున్న ఏడు ఆయి ల్ ట్యాంకర్లు మార్గమధ్యలో ఇలా దారి మళ్లా యని ఇంధన నిఘా సంస్థ వోర్టెక్సా లిమిటెడ్ అంచనా వేసింది. భారత్‌లోని అన్ని ప్రధాన రిఫైనరీలు ఇప్పుడు రష్యా ముడి చవ ురు కొనుగోలుకు భారీగా వెల్లడించింది.

# ఈవీ కారుకు మంటలు, పేలిన గ్యాస్ సిలిండర్లు.. ఏడుగురు సజీవ దహనం



**భోపాల్:** ఛార్జింగ్ పాయింట్ వద్ద షార్ట్ సర్క్యూట్ కారణంగా ఈవీ కారుకు మంటలు రాజుకున్నాయి. ఆ వాహనం నుంచి బిల్డింగ్‌కు మంటలు వ్యాపించాయి. ఒక ఇంట్లో ఉంచిన గ్యాస్ సిలిండర్లు పేలాయి. ఈ నేపథ్యంలో మంటల్లో కాలిపోయి ఏడుగురు సజీవ దహనమయ్యారు. మరో ముగ్గురికి తీవ్ర కాలిన గాయాలయ్యాయి. మధ్యప్రదేశ్‌లోని ఇండోర్‌లో ఈ సంఘటన జరిగింది. బుధవారం తెల్లవారు జామున 4 గంటల సమయంలో ఇండోర్‌లోని బెంగాలీ స్క్వేర్ సమీపంలోని ఒక బిల్డింగ్‌లో అగ్నిప్రమాదం జరిగింది. పుగాలియా కుటు ంబానికి చెందిన బిల్డింగ్ సెల్లార్‌లో ఉన్న ఎలక్ట్రిక్ వాహనం (ఈవీ) ఛార్జింగ్ పాయింట్ వద్ద షార్ట్ సర్క్యూట్ కారణంగా ఆ కారులో మంటలు చెలరేగాయి. నిమిషాల్లోనే మూడు అంతస్తుల నివాస భవనమంతా మంటలు వ్యాపించాయి.కాగా, ఆ బిల్డింగ్‌లోని ఒక ఇంట్లో 12కు పైగా ఎల్పీజీ గ్యాస్ సిలిండర్లను నిల్వ ఉంచారు. మంటలు వాటికి వ్యాపిం చాయి. సుమారు నాలుగు గ్యాస్ సిలిండర్లు వరుసగా పేలాయి. గ్యాస్ సిలిండర్ల పేలుడు ధాటికి ఆ ప్రాంతం స్వల్పంగా కంపిం చింది.పేలుళ్ల తీవ్రత వల్ల భవనంలో కొంత భాగం కూలిపోయింది. గ్యాస్ సిలిండర్ల పేలుళ్ల శబ్దానికి స్థానికులు భయాందోళన చెందారు .మరోవైపు మంటలు చెలరేగడంతో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. దీంతో ఆ ఇంట్లో ఉన్న ఎలక్ట్రిక్ డోర్ లాక్ అయ్యింది. ఈ నేపథ్యంలో సహాయక చర్యలు క్లిష్టమయ్యాయి. ఆ ఇంట్లో నివసించేవారు లోపల చిక్కుకు పోయారు. మంటల్లో కాలి ఏడుగురు వ్యక్తులు సజీవ దహనమయ్యారు. ముగ్గురిని స్థానికులు కాపాడారు. కాలిన గాయాలైన వారిని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఈ అగ్ని ప్రమాదం గురించి తెలుసుకున్న ఫైర్ సిబ్బంది అక్కడకు చేరుకుని మంటలను అదుపు చేశారు. ఆ ఇంటికి వచ్చిన బంధువులు రాత్రివేళ అక్కడ బస చేసిన సమయంలో ఈ విషాదం జరిగింది. ఏడుగురు వ్యక్తులు సజీవ దహనమైనట్లు ఇండోర్ కలెక్టర్, ఎస్పీ తెలి పారు. సహాయక చర్యలు చేపట్టినట్లు చెప్పారు. ఈ సంఘటనపై దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.

గురువారం,
మార్చి 19 2026
మంచితనం
జర్నలిస్ట్ MANCHITANAM JOURNALIST DAILY దినపత్రిక
TGTEL/25/A4111



# పరాభవనామ ఉగాది !





కాలం ఒక ప్రవాహం! కాలం దైవ స్వరూపం. నిరంతరంగా సాగుతూనే ఉంది. ఈ ప్రకృతి ఎప్పుడు మొదలయ్యిందో తెలియదు కానీ..మానవుడు తనకు ఊహ తెలిసి, జ్ఞానం సముపార్జించాక సూర్యచంద్రుల గతులను బట్టి..కాల నిర్ణయం చేశాడిన చెబుతారు. పురాణాల ప్రకారం కాలం అనంతం. కాలానికి తగ్గట్టుగా కర్మలు నెరవేర్చడంతోనే మనిషి 'జ్ఞాన ప్రయాణం' మొదలైంది. అదే ఈ యుగానికి.. 'ఆది' అయింది. కాల మహిమను గుర్తు చేసుకుంటూ తెలుగు వారు చేసుకునే మొదటి పండుగే ఉగాది! చైత్రమాసం...వసంత రుతువు కూడా కాలానికి మార్పుగా గుర్తించాలి. ఉగాది నుంచే బ్రహ్మదేవుడు సృష్టి ఆరంభించాడని, యుగాది కాస్తా ఉగాది అయ్యిందన్న ప్రచారం కూడా ఉంది. కాలాన్ని ఆపడం, దానికి ఎదురెళ్లడం ఎవరి తరమూ కాదు. అయితే, మనిషి తన అవసరాలకు అనుకూలంగా కాలాన్ని విభజించుకున్నాడు. అలా కాలాన్ని పరిశీలించుకుంటూ దానికి తగ్గట్లు నడుచుకుంటూ తన బుద్ధికి పదును పెట్టుకున్నాడు. అలా ఉగాది పండుగను తొలి అడుగుగా గుర్తించాడు. చైత్రశుద్ధ పాడ్యమి సూర్యోదయ సమయంలో బ్రహ్మ ఈ జగత్తును సంపూర్ణంగా సృష్టించాడు. అని సమాధానం చెప్పాడు. ఇది ఇలా ఉంచితే మన దేశంలో పుష్య-మాఘ మాసాలు పంటలు పండి ప్రకృతి రసభరితంగా ఉండేకాలం. ప్రజలు తమ శ్రమ ఫలితాన్ని కట్టెదుట చూస్తూ పొంగి పోతారు.ఇదే మొదట్లో మన సంవత్సరాది. దీనిని సూచించే దినం మకర సంక్రమణం.ఇది మార్గశిర- పుష్య-మాఘమాసాల మధ్యన వచ్చేది విషువత్కాలం. విషువత్కాలమంటే పగలూ రాత్రీ సరిసమానంగా ఉండే కాలం. సమరాంత్రిందివే కాలే విషువత్ అన్నాడు అమరసింహుడు. ఈ విషువత్తులు రెండు.మకర సంక్రాంత్రి అలాంటి విషువత్తు లలో ఒకటి. ఈనాటి నుంచి ప్రకృతిలో క్రొత్త క్రొత్త మార్పులు కలగడం ఆరంభం అవుతుంది.మనకొక సంవత్సరమైతే దేవతలకొక దినం. వారి దినం మేషంతో ప్రారంభమౌతోంది; మానవుడు ఋతువులు తన లెక్కలకు ముందు వెనుకలుగా రావడం చూచి, సూర్యచారాన్ని తక్కిన గ్రహాల చారాన్ని లెక్కలు కట్టసాగాడు.సూర్యుడు విషువత్తులో ప్రవేశించిన నాటినుంచి లెక్కకట్టి రాసులు విభజించాడు. ఈవిధంగా నభో మండలం- 12 భాగాలు అయినది. ఆరాసులతోనే మాస సంకేతం చేసుకున్నాడు. సూర్యుడు ఒక రాశినుంచి మరొకరాశికి ప్రవేశించడానికి దాదాపు 30, 31 దినాలవుతుంది. కాని చంద్రుని వృద్ధిక్షయాలతో ఏర్పడిన నెలకు, తర్వాత సూర్యమానపు నెలకూ క్రమంగా నెలవారా రావడం మొదలైంది. చంద్రమానానికి 19 సం.లకు ఏడు అదనపు నెలలు చేర్చి రెండు మానాలను సర్దుకోవలసి వచ్చించి.కనుకనే ప్రతి మూడోఏటా చంద్రమాన సం.లో ఒక అధిక మాసం వస్తూవుంటుంది. నిజానికి చంద్రమానమే వేదకాలం నుంచి ఆచరణలో ఉన్నదేమో!! సౌరమానం వ్యవహారంలో ఉన్న ప్రాంతాలలోనూ వైదిక కర్మలకు చంద్రమానాన్ని అనుసరించడమే దీని ప్రాచీనతకు ప్రమాణం. ఉత్తరాయణం వసంత రుతువు శుక్ల పక్షం ప్యాడ్యమి తిథి.. ఉగాది పండుగ ఈ ఏడాది మార్చి 19న వచ్చింది. అనాదిగా వస్తున్న ఈ ఉగాది.. 'యుగాది'. అన్న సంస్కృత పదం నుంచి పుట్టింది. మన వేదాలకు మంత్ర సృష్టి జరిగిన రోజు. సూర్యుడు మేషరాశిలో ప్రవేశించే రోజు. కాలం వసంతంలోకి అడుగు పెట్టిన రోజునే ఉగాది. పండుగగా, కొత్తసంవత్సరాదిగా తెలుగువాళ్లు జరుపుకుంటున్నారు. వివిధ రాష్ట్రాల్లో వివిధ పేర్లతో ఈ ఉగాది జరుపుకోవడం ఆచారంగా వస్తోంది. మన సంప్రదాయంలో ఏ పండుగను చూసినా అది ప్రకృతితో ముడిపడి ఉంటుంది. అందులోనూ ఉగాది అయితే దాన్ని ఏకోణంలో చూసినా ప్రకృతి ఆధారంగానే కనిపిస్తుంది. వసంత రుతువు వచ్చిందని తెలియజేసే పండుగఉగాది. ఉగాది నాటికి చుట్టు పక్కన ఏ చెట్టును చూసినా లేత ఆకులతో పచ్చగా కనువిందు చేస్తుంటుంది. ఆ సంతోషం కోయిల పాటల్లో, నెమలి నాట్యాల్లో కనిపిస్తుంది. ఉగాది పండుగ వెనక ఉన్న కథనాన్ని ఒక్కొక్కరూ ఒక్కో విధంగా చెప్తారు. ఉగాది.. 'ఉగ' అంటే నక్షత్ర గమనం. జన్మ ఆయుష్షు అని అర్థాలు ఉన్నాయి. వీటికి అది ఉగాది అంటే ఈ ప్రపంచంలో పుట్టిన ప్రతి జీవి ఆయుష్షుడు మొదటిరోజునే ఉగాదిగా మారిందంటారు. చైత్ర శుద్ధ పాడ్యమి నాడే కలియుగం మొదలైందని.. త్రేతాయుగంలో ఉగాది రోజే శ్రీరాముడికి పట్టాభిషేకం జరిగిందని మరో కథనం.. ఈ రోజే శ్రీమహావిష్ణువు మత్స్యావతారంలో సోమకాసురుని సంహరించి వేదాలను బ్రహ్మకు అప్పగించాడని, బ్రహ్మదేవుడు సృష్టిని మొదలు పెట్టిన రోజే ఉగాదని అంటారు. మొదటి తెలుగు చక్రవర్తి శాలివాహనుడు. ఉగాది రోజునే సింహాసనాన్ని అధిష్టించాడనేది కూడా ప్రచారంలో ఉంది. ఉగాది రోజు నుంచే తెలుగు సంవత్సరం మొదలవుతుంది. కాబట్టి ఇది తెలుగువారి మొదటి పండుగగా పేరుగాంచింది. అయితే, తెలుగు రాష్ట్రాలతో పాటు ఇతర రాష్ట్రాల్లో( కూడా ఉగాదిని గొప్పగా జరుపు కుంటారు.. కర్నాటకలో ఉగాదిమహారాష్ట్రలో గుడిపాడ్వా, తమిళనాడులో 'పుత్తాండు అనే పేరుతో, కేరళలో 'విషు', పంజాబ్‌లో 'వైశాఖీ', బెంగాల్లో పొయ్లా బైశాఖ్ ' అనే పేర్లతో ఉగాది జరుపుకుంటారు. రెండు మూడు రోజుల ముందు నుంచే పండగ పనులు మొదలవుతాయి. ఉగాది రోజు పొద్దున్నే ఇంటిని శుభ్రం చేసుకుంటారు. తైల అభ్యంగన స్నానం చేసి గుమ్మానికి మామిడి తోరణాలు, వేపాకు తోరణాలు కడతారు. కొత్త బట్టలు వేసుకొని కొత్త కుండ కొనడంతో సందడి మొదలవుతుంది. ఒకవైపు పచ్చడి తయారు చేస్తుంటే..మరోవైపు వేడివేడిగా భక్ష్యాలు తయారవు తుంటాయి. ఉగాది పచ్చడి...వంటలు ఇష్టమైన దేవునికి నైవేద్యంగా పెట్టి కొత్త సంవత్సరం అంతా శుభం కలగాలని కోరకుంటారు. తర్వాత ఇంటిల్ల పాది పరగడపున ఉగాది పచ్చడి తిని, తర్వాత.. భక్ష్యాలు తింటారు. కొత్త పనులు, కొత్త వ్యాపారాలు కూడా ఉగాది నాడు మొదలు పెడుతుంటారు కొందరు. ఉగాది రోజు పంచాంగ శ్రవణం చేస్తారు. ఈ పంచాంగ శ్రవణం వినడం పట్ల ఈ సంవత్సరంలో జరగబోయే మంచి చెడులతో పాటు పరిణామాలు తెలుసుకుంటారు. కలియుగంలో నక్షత్ర ఫలితాలతో పాటు రాశిఫలాలు.. ఆదాయ వ్యయాలు, రాజపూజ్య అవమానాలు తెలుసుకుంటారు. ఇది జాగ్రత్తగా నడుచుకోవడానికి ఉపయోగపడుతుంది.

---

# ఉగాది పచ్చడి వైశిష్ట్యం

## ● కాలంలో మార్పులను తట్టుకునే ఔషధం



**శ్రీశైలం,మార్చి18:** తెలుగువారి కొత్త సంవత్సరం ప్రారంభం కానుంది. తెలుగు పంచాంగం ప్రకారం చైత్రమాసం శుద్ధ పాడ్యమి రోజున ఉగాది పండుగతో కొత్త సంవత్సరం ఆరంభం కానుంది. ఈ ఏడాది ఉగాది పండుగ మార్చి 19న వచ్చింది. ఉగాది పండుగ రోజు అందరూ కచ్చితంగా ఉగాది పచ్చడి తినాలని పండితులు చెబుతుంటారు. అసలు ఆ రోజు ఉగాది పచ్చడి ఎందుకు తినాలి. ఎన్ని రోజులు వసంత గమన శు భవేళ.. పచ్చగా కళకళలాడే ప్రకృతి పరంగా.. రేవతి నక్షత్ర ప్రవేశంతో.. చైత్ర శుద్ధ పాడ్యమి గురువారం రోజున ఉగాది పండుగ .. శ్రీ పరాభవ నామ సంవత్సర కాలగమనం ఆరంభమవుతుంది. ఉగాది పచ్చడిని ఒక్కో చోట ఒక్కో విధంగా తయారు చేస్తుంటారు. అందులో తీపి, పులుపు, ఉప్పు, కారం, చేదు, వగరు అనే ఆరు రుచులను తప్పకుండా ఉండేలా చూస్తారు. ఈ పచ్చడి కోసం చెరకు, అరటి పళ్ళు, మామిడి కాయలు, వేప పువ్వు చింతపండు, జామకాయలు, బెల్లం, జీలకర్ర, మిరపకాయ వంటివి వాడుతుంటారు. ఇన్ని కలిపి చేసిన ఉగాది పచ్చడిని ఒక మహాఔషధమని అంటారు పెద్దలు. ఈ ఉగాది పచ్చడిని ఈ పండుగ నుంచి శ్రీరామనవమి వరకూ లేదాచైత్ర పౌర్ణమి వరకు ప్రతిరోజూఉంటే శరీరంలో రోగ నిరోధక శక్తి పెరుగుతుందని. ఆ సంవత్సరమంతా రోగాలేవీ దరిచేరవనే నమ్మకం కూడా ఉంది. ఆయుర్వేద శాస్త్రం ప్రకారం ఉగాది పచ్చడిని నింబకుసుమ భక్షణం...అశోకకళికా ప్రాశనం అంటారు. రుతువులలో వచ్చే మార్పుల వల్ల వచ్చే రోగాల నుంచి రక్షణగా, ఈ పచ్చడిని ఔషధంగా తీసుకోవడం పూర్వం నుంచే అనవాయితీగా వస్తోంది. పచ్చడిలో ఉండే వేప పువ్వు కడుపులో ఉన్న నులిపురుగులను చంపేస్తుంది. వేపగాలి ఆటలమ్మ అమ్మోరు వంటి అంటురోగాలను దగ్గరకి రానివ్వకుండా కాపాడుతుంది మామిడి యాంటీ వైరల్ లక్షణాలు కలిగి ఉంది. మిరియాలు దగ్గు జలుబు, పైత్యాలను అదుపులో ఉంచుతాయి. బెల్లం రక్తాన్ని శుద్ధి చేస్తుంది. చింతపండు మలబద్దకాన్ని, నీరసాన్ని తగ్గిస్తుంది. ఉప్పు ఎండాకాలంలో వచ్చే హైడ్రేషన్ని తగ్గిస్తుంది. సంవత్సరం అంతా ఎదురయ్యే మంచి చెడులను, కష్ట సుఖాలను సమానంగా తీసుకోవాలనే సందేశాన్ని కూడా ఉగాది పచ్చడి ఇస్తుంది. బెల్లం- తీపి అనేది సంతోషానికి, ఉప్పు- జీవితంలో ఉత్సాహానికి... వేప పువ్వు- చేదు బాధ తాలూకు అనుభవాలకు, చింతపండు- పులుపు నేర్పుగా వ్యవహరించాల్సిన పరిస్థితులకు, పచ్చి మామిడి ముక్కల పులుపు- కొత్త సవాళ్లకు.. కారం సహనం కోల్పోయేట్టు చేసే పరిస్థితులకు సంకేతం అని చెప్తారు.ఉగాది పచ్చడి ఒక మహాఔషధమని పెద్దలు చెబుతుంటారు. ఈ ఉగాది పచ్చడిని శ్రీరామ నవమి వరకూ లేదా చైత్ర పౌర్ణమి వరకు ప్రతిరోజూ తీసుకోవాలి. అలా 9 లేదా15 రోజుల పాటు ఈ ఉగాది పచ్చడి తినడం వల్ల శరీరంలో రోగ నిరోధక శక్తి పెరుగుతుందంటారు. ఉగాది పచ్చడిలో ఉండే వేప పువ్వు కడుపులో ఉన్న నులిపురుగులను చంపేస్తుంది. వేపగాలి ఆటలమ్మ, అమ్మోరు మొదలైన వ్యాధులను దగ్గరకు రానీయదు. మామిడి యాంటీ వైరల్ లక్షణాలు కలిగి ఉన్నది. ఇది కఫము, వాతము, పైత్యాలనే మూడు దోషాలను అదుపులో ఉంచుతుంది. మనకు వచ్చే జబ్బుల్లో చాలా వరకూ వీటివల్లే వస్తాయి.. 'శతాయుర్వజ్ర దేవయ సర్వ సంపత్రాయచ.. సర్వతిష్ట వినాశయ నిబంకదళ బక్షణమ్' అనే శ్లోకం పఠించి ఉగాది ప్రసాదాన్ని స్వీకరించాలి. పంచాంగ శ్రవణం వినాలి. మంచి ఆశయాలతో ముందడుగు వేయాలి. ఆ రోజున (మార్చి 19) పంచాంగాన్ని విన్న పక్షంలో ఏ గ్రహం మనకి అనుకూలంగా లేదో, ఎవరు మనకి సహాయకులో తెలిసి, ఏయే కష్ట నష్టాలో తెలుసుకొని వాటికి సంబంధించిన ప్రత్యామ్నాయ మార్గాలను ఎన్నుకోగలుగుతామని పండితులు చెబుతున్నారు.

# ఆత్మపరిశీలనతో అడుగు వేయాలి

## పరాభవంలో అప్రమత్తంగా ఉండాలి



**విజయవాడ,మార్చి18:** తెలుగువారి నూతన సంవత్సరం పరాభవనామ సంవత్సరం. జ్యోతిష్యశాస్త్రం ప్రకారం పరాభవం అంటే గర్వం.. అహంకారం.. స్వార్థం అని అర్థం. పండితులు తెలిపిన వివరాల ప్రకారం.. పరాభవం అంటే ఏమిటి.. కొత్త సంవత్సరం విశేషాలు.. రహస్యాలు ఏమిటి.. తెలుగు పంచాంగం ప్రకారం.. కొత్త సంవత్సరం.. పరాభవ నామ సంవత్సరం మార్చి 19న ప్రారంభం కానుంది. కొత్త సంవత్సరం గురించి .. ఆధ్యాత్మికంగా పరిశీలించినట్లైతే.. ఇలాంటి వ్యతిరేక లక్షణాలను లక్షణాలను జయించి వినయం వైపు నడిపించే కాలాన్ని సూచిస్తుంది. ప్రతి వ్యక్తి తన లోపాలను గుర్తించి..వాటిని అధిగమించడానికి ప్రయత్నించే సంవత్సరమని పండితులు వివరిస్తున్నారు. పరాభవం అంటే ఏమిటి..పురాణాల ప్రకారం తెలుగు కాలచక్రంలో 60 సంవత్సరాలు ఉంటాయి. ఈ చక్రంలో పరాభవ అనేది 40వ సంవత్సరం. సంస్కృతంలో ..పరాభవ.. అంటే ఓటమి.. అపజయం .. అవమానం అనే అర్థాలు ఉన్నాయి. కాని జ్యోతిష్యనిపుణులు , ఆధ్యాత్మిక పండితుల విశ్లేషణ ప్రకారం .. పరాభవ నామ సంవత్సరానికి లోతైన తాత్పర్యం ఉందని చెబుతున్నారు. కొత్త సంవత్సరం పేరులో ప్రతికూలత ఉన్నా కాని.. మనిషి జీవితంలో మార్పు, ఆత్మపరిశీలన, ఆత్మవికాసాన్ని సూచించేందుకు ఒక సంకేతమని చెబుతున్నారు. అహంకారంపై విజయం : కొత్త సవంత్సరం.. పరాభవ నామ సంవత్సరం పేరు ఆధారంగా స్వార్థం.. అహంకారం.. గర్వం.. మొదలగు చెడు లక్షణాలను వదలి.. మంచిగా.. అందరి మన్నలు పొందేలా ఈ తెలుగు సంవత్సరం ( పరాభవ) సూచిస్తుందని పండితులు చెబుతున్నారు.ప్రతి వ్యక్తి తనలోని లోపాలను గుర్తించి.. వాటిని అధికమించేందుకు ఈ ఏడాది ప్రయత్నించే దశ అని పండితులు చెబుతున్నారు. తెలుగు సంవత్సరం పరాభవ నామ సంవత్సరం.. ప్రతి మనిషి తన గత అనుభవాలు... తప్పులు... విజయాల గురించి ఆలోచించి... వాటి నుంచి పాఠాలు నేర్చుకునే సమయంగా భావిస్తారు. ఇది వ్యక్తిత్వ వికాసానికి దారితీసే ఒక ఆత్మపరిశీలనా దశను సూచిస్తుంది. ప్రతి వ్యక్తికి కూడా కొంతమంది శత్రువులు ఉంటారు. పలు ఆధ్యాత్మిక గ్రంథాల్లో చెప్పిన విధంగా అరిషడ్వర్గాలు.. కామ, క్రోధ, లోభ, మోహ, మద, మాత్సర్యాలు.. మనిషి ఎదుగుదలను అడ్డుకోవడం.. శత్రువులను పెంచే అంతర్గత శత్రువులు ఉంటారు. పరాభవ నామ సంవత్సరంలో ఇలాంటి ఎనిమీస్‌పై విజయం సాధించి.. ధర్మబద్ధంగా జీవితం గడిపేందుకు ఒక సూచన అని పండితులు చెబుతున్నారు. తెలుగు పంచాంగ చక్రం ప్రతి 60 సంవత్సరాలకు ఒకసారి పునరావృతమవుతుంది. తెలుగు కాలచక్రంలోని 60 సంవత్సరాలను పండితులు మూడు భాగాలుగా విభజిస్తారు. ఈ 60 సంవత్సరాలను బ్రహ్మ, విష్ణు, శివ విభాగాలుగా చెప్పబడతాయి. ఈ విభాగాలలో పరాభవ సంవత్సరం విష్ణువుకు కేటాయించిన రెండవ విభాగంలో చివరి సంవత్సరమని పండితులు చెబుతున్నారు. కొత్త సంవత్సరం పేరు వినడానికి ప్రతికూలంగా అనిపించినప్పటికీ.. పరాభవ అనే పదాన్ని క్షుణ్ణంగా పరిశీలిస్తే.. ఓటమి కాదు.. అది మన లోపాలను గుర్తించి.. అలాంటి వాటిని జయించే మార్గాన్ని సూచిస్తుందని అంటున్నారు జ్యోతిష్య పండితులు . ప్రతి మనిషిలో కూడా ఎంతో కొంత అహంకారం ఉంటుంది. దానిని తగ్గించి...ఆత్మపరిశీలన చేసుకొని.... సత్యంగా..ధర్మంగా ఉండి ముందుకు సాగాలని సూచించే ఒక ఆధ్యాత్మిక సందేశాన్ని ఈ సంవత్సరం ప్రతిబింబిస్తుందని పండితులు చెబుతున్నారు.

# ఉగాది రోజు ఆలయదర్శనం శుభం



**వేములవాడ,మార్చి18:** తెలుగు సంవత్సరాది ఉగాది పర్వదినాన్ని మార్చి 19వ తేదీ గురువారం ప్రపంచవ్యాప్తంగా తెలుగు వారంతా భక్తి శ్రద్ధలతో జరుపుకోనున్నారు. ఈ రోజు ఏం చేస్తే.. ఏడాదంతా అదే జరుగుతుందనే ఒక భావన తెలుగు ప్రజలలో బలంగా ఉంది. గతేడాది కొంత కష్టంగా ఉంది. ఈ ఏడాది అయినా బాగుంటుందా అని చాలా మంది అనుకుంటూ ఉంటారు. అలాంటి వారు ఉగాది పర్వదినం వేళ.. ఇలా చేయడం వల్ల ఏడాదంతా శుభ ఫలితాలు పొందవచ్చని పండితులు చెబుతున్నారు. ఇలా చేయడం వల్ల కష్టాలు తొలగి.. ఆనందంగా ఉండొచ్చని అంటున్నారు. కొత్త ఏడాది ఎలా ఉండబోతోంది.. గ్రహాల ప్రభావం ఏ రాశుల మీద ఎలా ఉందనేది పండితుల ద్వారా తెలుసుకోవచ్చు. ఈ పండగ రోజు.. దేవాలయానికి వెళ్లి దర్శనం చేసుకుంటే కుటుంబానికి శుభం కలుగుతుందని పండితులు చెబుతారు.ఆ రోజు పెద్దల ఆశీర్వాదం తీసుకోవాలి. అలా తీసుకోవడం వల్ల ఆయురారోగ్యాలు, విజయాలు కలుగుతాయి. ఉగాది వేళ.. మీకు తోచిన వాటిని దానం చేస్తే ఎంతో పుణ్యం కలుగుతుంది. అన్నదానం, వస్త్రదానం ఇలా ఏదైనా చేయవచ్చు. ఉగాది రోజు కొత్త పనులు ప్రారంభిస్తే మంచి ఫలితాలు సంప్రాప్తిస్తాయి. చేపట్టిన పనుల్లో అడ్డంకులు ఉండవు. కొత్త ఏడాది మంచి ఆలోచనలతో ప్రారంభించాలి. ఉగాది నుంచి ఈ ఏడాది అంతా బాగా కలిసి రావాలని మనస్సులో సంకల్పం చెప్పుకొని.. కొత్త పనులు ప్రారంభించాలి. ఉగాది రోజు గణపతి ఆలయానికి వెళ్లి గరికను సమర్పిస్తే శుభం కలుగుతుంది. ఎర్రటి పుష్పాలను సమర్పిస్తే.. శుభ ఫలితాలు కలుగుతాయి. వినాయకుడు విఘ్నాలను తొలగిస్తాడు. ఈ రోజు ఓం గం గణపతయే నమ: అంటూ సాధ్యమైనన్ని సార్లు ఈ మంత్రాన్ని స్మరణ చేసుకోవాలి. ఉగాది రోజు ఇలా చేయడం వల్ల ఏడాదంతా ఐశ్వర్యం, ఆనందం, శుభాలు





# లాభాల్లో స్టాక్ మార్కెట్.. 633 పాయింట్లు ఎగబాకిన సెన్సెక్స్.. మరింత పడిపోయిన రూపాయి విలువ



భారత స్టాక్ మార్కెట్లు బుధవారం భారీ లాభాలు చవిచూశాయి. ట్రేడింగ్ ముగిసే సమయానికి బీఎస్ఈ సెన్సెక్స్ 633.29 పాయింట్లు (0.83 శాతం) ఎగబాకి, 76,704.13 వద్ద ముగిసింది. ఎన్ఎస్ఈ నిఫ్టీ కూడా లాభాలబాట పట్టింది. ట్రేడింగ్ ముగిసే సమయానికి నిఫ్టీ 196.65 పాయింట్లు (0.83 శాతం) ఎగబాకి 23,777.80 పాయింట్ల వద్ద ముగిసింది. ఈ వారం ట్రేడింగ్ ప్రారంభమైనప్పటి నుంచి వరుసగా మూడోరోజు స్టాక్ మార్కెట్ లాభాల్లో నడవడం విశేషం. మూడు ట్రేడింగ్ సెషన్లలో కలిపి సెన్సెక్స్ 2,100 పాయింట్లు ఎగిసింది. బుధవారం ఉదయం ఎన్ఎస్ఈ నిఫ్టీ 23,632.90 పాయింట్ల వద్ద ప్రారంభమైంది. బ్యాంక్ నిఫ్టీ 0.82 శాతం పెరిగి, 55,326.0 పాయింట్ల వద్ద నిలిచింది. ఈ రోజు ఒక దశలో సెన్సెక్స్ ఏకంగా 900 పాయింట్లు పెరిగింది. దీంతో ఇన్వెస్టర్ల సంపద రూ.6 లక్షల కోట్లు పెరిగింది. ఉదయం ట్రేడింగ్ లాభాల్లోనే ప్రారంభమైంది. రోజంతా లాభాల్లోనే కొనసాగింది. ఇంట్రాడేలో 77 వేల పాయింట్ల గరిష్టాన్ని తాకింది. చివరకు 76,704 పాయింట్ల వద్ద ముగిసింది. ఒకవైపు మిడిల్ ఈస్ట్ సంక్షోభం కొనసాగుతున్నప్పటికీ వరుసగా మూడు రోజులు భారత స్టాక్ మార్కెట్లు లాభాలు చూడటం విశేషం. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి అందిన సానుకూల సంకేతాలు, క్రూడాయిల్ ధరలు అంతరాజ్తీయంగా అందుబాటులోకి రావడం వంటివి మార్కెట్ సానుకూలతకు కారణాలు. గత వారం పూర్తి నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు ఈ వారం ప్రారంభం నుంచి లాభాలు పొందడం విశేషం. మరోవైపు భారతీయ కరెన్సీ రూపాయి విలువ గణనీయంగా పడిపోయింది. ఆల్‌టైమ్ కనిష్ట స్థాయికి చేరింది. డాలర్‌తో రూపాయి మారక విలువ నేడు 92.65కు చేరింది. తొలిసారి

92.50 దాటింది. అంతర్జాతీయంగా బ్యారెల్ క్రూడాయిల్ ధర 102 డాలర్లుగా కొనసాగుతోంది.

# ఐపీఎల్ సందడి షురూ.. ఆరంభ మ్యాచ్‌లకు ఆసీస్ పేస్ జోడీ దూరం

## ఇండియన్ ప్రీమియర్ లీగ్(ఐపీఎల్) సందడి మొదలైంది



మరో పదిరోజుల్లో మొదలుకానున్న ఐపీఎల్-19వ సీజన్‌కు ముందు ఆరంభ మ్యాచ్ ఆడనున్న డిఫెండింగ్ చాంపియన్ రాయల్ చాలెంజర్స్ బెంగళూరు (ఆర్సీబీ), సన్‌రైజర్స్ హైదరాబాద్ (ఎస్ఆర్‌హెచ్) జట్లకు బౌలింగ్ కష్టాలు తప్పేలా లేవు. ఈ జట్లకు ఆడుతున్న ఆస్ట్రేలియా పేస్ ద్వయం పాట్ కమిన్స్, జోష్ హాజిల్‌వుడ్ ఐపీఎల్ ప్రారంభ మ్యాచ్‌లకు దూరమవనున్నారని తెలుస్తున్నది. గత రెండు సీజన్లుగా ఎస్ఆర్‌హెచ్‌కు సారథిగా వ్యవహరిస్తున్న కమిన్స్.. వెన్ను గాయం కారణంగా నిరుటి యాషెస్ సిరీస్ నుంచి క్రికెట్‌కు దూరంగా ఉన్న విషయం తెలిసిందే. అతడింకా పూర్తిస్థాయిలో కోలుకోలేదు. ఇక తొడ కండరాలు, కాలి మడమ గాయంతో ఐదునెలలుగా ఆటకు దూరమైన హాజిల్‌వుడ్ సైతం ఇంకా పూర్తిస్థాయి ఫిట్‌నెస్ సాధించలేదు. ఐపీఎల్ రెండో అంచెలో ఈ ఇద్దరూ ఆయా జట్లతో కలిసే అవకాశమున్నట్టు వార్తలొస్తున్నాయి. ఇండియన్ ప్రీమియర్ లీగ్(ఐపీఎల్) సందడి మొదలైంది. మరో పది రోజుల్లో మొదలుకానున్న 19వ సీజన్ కోసం జట్లన్నీ అస్త్రశస్త్రాలతో సిద్ధమవుతున్నాయి. ఈనెల 28 నుంచి ప్రారంభమయ్యే ఐపీఎల్ కోసం ఆయా జట్ల క్రికెటర్లు సన్నాహాలు షురూ చేశారు. దేశవాళీ క్రికెటర్లు ఇప్పటికే ప్రాక్టీస్‌లో చెమటోడుస్తుండగా, అంతర్జాతీయ క్రికెటర్లు తమ తమ ఫ్రాంచైజీలతో చేరుతున్నారు. సీజన్‌కు ముందు డిఫెండింగ్ చాంపియన్ ఆర్సీబీకి హాజిల్‌వుడ్ రూపంలో ఎదురుదెబ్బ తాకగా, ఎస్ఆర్‌హెచ్ కొన్ని మ్యాచ్‌లకు ప్యాట్ కమిన్స్ అందుబాటులో లేని పరిస్థితి ఏర్పడింది. గత సీజన్ల లాగే చెన్నై ఐకాన్ ధోనీ రిటైర్మెంట్‌పై ఊహాగానాలు వెలువడుతుండగా, 'ముంబై చా రాజా' రోహిత్‌శర్మ ప్రాక్టీస్ మొదలుపెట్టాడు. రాజస్థాన్ రాయల్స్‌తో తన బంధాన్ని తెంచుకున్న చెటా సంజూ శాంసన్..ఈసారి చెన్నై తరఫున అదరగొట్టేందుకు సై అంటున్నాడు. తన కెరీర్ ఆరంభం నుంచి నిరుటి సీజన్ దాకా ఐపీఎల్‌లో రాజస్థాన్ రాయల్స్ తరఫున ఆడిన మాజీ సారథి సంజూ శాంసన్ ఆ జట్టును వీడటానికి గల కారణాలపై తొలిసారిగా నోరువిప్పాడు. శాంసన్ మాట్లాడుతూ.. 'రాజస్థాన్ ఆటగాళ్లు, కోచింగ్, ఇతర సహాయక సిబ్బందిలో చాలామందితో నాకు సత్సంబంధాలున్నాయి. నా కెరీర్‌లో రాయల్స్‌కు వ్యతిరేకంగా ఆడుతుండటం ఇదే మొదటిసారి. కానీ మైదానంలో భావోద్వేగాలు నా ఆటను ప్రభావితం చేయలేవు.

రాయల్స్‌లో నా సమయం ముగిసిందని నేను భావించా. అందుకే ఆ జట్టు నుంచి బయటకు వచ్చా. ఇప్పుడు మేం ముఖాముఖి ఎదురుపడితే నేను మిగతా ప్రత్యర్థుల మాదిరిగానే ఆ జట్టుపై అత్యుత్తమ క్రికెట్ ఆడేందుకు ప్రయత్నిస్తా' అని తెలిపాడు. ఐపీఎల్ సీజన్ వేలానికి ముందు ట్రేడ్ డీల్ ద్వారా చెన్నైకి మారిన ఈ కేరళ స్టార్.. సూపర్ కింగ్స్ మాజీ సారథి ధోనీ నుంచి నేర్చుకునేందుకు

ఇది తనకు చక్కని అవకాశమని చెప్పాడు.

# ఐసీసీ ర్యాంకింగ్స్.. 2వ స్థానానికి చేరుకున్న బంగ్లా ప్లేయర్



ఇటీవల పాకిస్థాన్‌తో జరిగిన మూడు వన్డేల సిరీస్‌లో అద్భుతమైన ప్రదర్శన చేసిన బంగ్లాదేశ్ కెప్టెన్ మెహిదీ హసన్ మీరాజ్ వన్డే ర్యాంకింగ్స్‌లో పురోగతి సాధించాడు. వన్డే బౌలర్ల ర్యాంకింగ్స్‌లో మెహిదీ తొమ్మిది స్థానాలు ఎగబాకి ఏడవ స్థానానికి, వన్డే ఆల్‌రౌండర్ల జాబితాలో రెండు స్థానాలు మెరుగుపరుచుకుని రెండవ స్థానానికి చేరుకున్నాడు. స్వదేశంలో పాకిస్థాన్‌తో జరిగిన మూడు వన్డేల సిరీస్‌లో మీరాజ్ మూడు మ్యాచ్‌లలో కలిపి ఐదు వికెట్లు పడగొట్టాడు.

ఇక పాకిస్థాన్‌పై తన తొలి శతకం సాధించిన బంగ్లాదేశ్ బ్యాటర్ తంజిద్ హసన్ కూడా 31 స్థానాలు ఎగబాకి 55వ స్థానానికి చేరుకోగా, లిట్టన్ దాస్ 10 స్థానాలు పైకి ఎగబాకి 82వ స్థానానికి చేరుకున్నాడు. బంగ్లా బౌలర్లలో తస్కిన్ అహ్మద్ 28, ముస్తఫిజుర్ రెహమాన్ 47వ స్థానాలకు చేరుకున్నారు. బంగ్లాతో సిరీస్‌లో ఓడిపోయినప్పటికీ, పాకిస్థాన్ బ్యాటర్ సల్మాన్ అలీ అఘా వన్డే బ్యాటింగ్ ర్యాంకింగ్స్‌లో తొమ్మిది స్థానాలు మెరుగుపర్చుకుని తొమ్మిదో స్థానానికి చేరుకున్నాడు. అతను వన్డే ఆల్-రౌండర్లలో 10వ స్థానంలో నిలిచాడు.

టీ20ఐ బౌలర్ల ర్యాంకింగ్స్‌లో న్యూజిలాండ్ కెప్టెన్ మిచెల్ శాంట్నర్ 11 స్థానాలు మెరుగుపర్చుకుని 13వ స్థానానికి చేరుకున్నాడు. అతను టీ20ఐ ఆల్ రౌండర్ల జాబితాలో ఏడవ స్థానంలో ఉన్నాడు. లాకీ ఫెర్గూసన్ టీ20ఐ బౌలింగ్ ర్యాంకింగ్స్‌లో 51వ స్థానానికి చేరుకోగా, డెవాన్ కాన్వే బ్యాటర్లలో 70వ స్థానానికి చేరుకున్నాడు. భారత ఆటగాడు అభిషేక్ శర్మ టీ20ఐ బ్యాటింగ్ ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు. వరుణ్ చక్రవర్తి కూడా టీ20ఐ బౌలింగ్ చార్ట్‌లో రెండో స్థానంలో కొనసాగుతున్నాడు.

# ఐపీఎల్2026: రోహిత్ అభిమానులకు అదిరిపోయే న్యూస్..



ఐపీఎల్ కోసం క్రికెట్ అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఈ నెల 28 నుంచి ఈ క్యాష్ రిచ్ లీగ్ ప్రారంభం కానున్న సంగతి తెలిసిందే. తొలి మ్యాచ్ బెంగళూరు, హైదరాబాద్ జట్ల మధ్య జరగనుంది. ఇది ఇలా ఉంటే.. తాజాగా టీమిండియా స్టార్ ఓపెనర్ రోహిత్ శర్మ అభిమానులకు అదిరిపోయే న్యూస్ ఒకటి వచ్చింది. ముంబై ఇండియన్స్ జట్టులో రోహిత్ స్థానం ఏమిటి అనే విషయంపై ఆ జట్టు హెడ్ కోచ్ మహేల జయవర్ధనే ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు.

ఐపీఎల్ 2026 సీజన్‌లో రోహిత్ శర్మను 'ఇంపాక్ట్ ప్లేయర్'గా ఉపయోగించే ఆలోచన లేదని, అతను పూర్తిస్థాయి ఆటగాడిగా గ్రౌండ్‌లో ఉంటాడని జయవర్ధనే స్పష్టం చేశాడు. ఇటీవలి కాలంలో రోహిత్ టీ20 క్రికెట్ ఆడనందున, అతడిని ఎలా ఉపయోగించుకోవాలని యోచిస్తున్నారని మీడియా అడగ్గా.. ' రోహిత్ శర్మ బాగా కష్టపడుతున్నాడు. గత వారం రోజులుగా తన నైపుణ్యాలను మెరుగుపరుచుకోవడానికి చాలా సాధన చేశాడు. శిక్షణా శిబిరం తొలి రోజే మాతో చేరిన అతను నెట్స్‌లో చాలా బాగా ఆడాడు. కొత్త తరం రోహిత్‌లా, మరింత ఫిట్‌గా, ఎంతో నిబద్ధతతో కనిపించాడు. కాబట్టి, అతనే జట్టును నడిపించాలని మేము ఎదురుచూస్తున్నాం' అని తెలిపాడు.


'గతేడాది రోహిత్ శర్మ చిన్న చిన్న గాయాలతో బాధపడ్డాడు. అందుకే అతడిని మేము ఇంపాక్ట్ ప్లేయర్ గా ఉపయోగించాము. మైదానంలో ఉన్నా లేకపోయినా అతడి ప్రభావం జట్టుపై కచ్చితంగా ఉంటుంది. కానీ ఈ ఏడాది సీజన్‌లో మాత్రం రోహిత్‌ను కచ్చితంగా ఎక్కువ సమయం మైదానంలోనే ఉంచుతాం. అయితే జట్టులో ఎక్కువ మంది ఆల్‌రౌండర్లు ఉన్నందున.. మ్యాచ్ పరిస్థితుల బట్టి ఇంపాక్ట్ ప్లేయర్‌ను రొటేట్ చేస్తాం' అని జయవర్ధనే పేర్కొన్నాడు. ఈ ఏడాది సీజన్‌లో ముంబై ఇండియన్స్ తమ తొలి మ్యాచ్‌లో మార్చి 29న కోల్‌కతా నైట్ రైడర్స్‌తో తలపడనుంది.

# బెంగళూరులో అడుగుపెట్టిన విరాట్ కోహ్లీ.. ఎయిర్‌పోర్ట్



ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2026లో పాల్గొనేందుకు రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు స్టార్ ప్లేయర్ విరాట్ కోహ్లీ.. బెంగళూరుకు చేరుకున్నాడు. ఫ్యామిలీతో పాటు లండన్‌లో ఉంటున్న అతడు.. తాజాగా ఇండియాలో ల్యాండ్ అయ్యాడు. మార్చి 28న ఐపీఎల్ 2026 ప్రారంభం కానుంది. ఆర్సీబీ, సన్ రైజర్స్ హైదరాబాద్ మధ్య తొలి మ్యాచ్ జరగ నుంది. ఐపీఎల్ 2026 సీజన్ ప్రారంభానికి పది రోజుల ముందు ఆర్సీబీ స్టార్ ప్లేయర్ విరాట్ కోహ్లీ .. బెంగళూరుకు చేరుకున్నాడు. ఈ మేర కు అతడు బెంగళూరు ఎయిర్‌పోర్ట్‌కు చేరు కున్న దృశ్యాలు సోషల్ మీడియాలో వెలుగులోకి వచ్చాయి. ఇందులో కోహ్లీ స్టైలిష్ లుక్‌లో కనిపి ంచాడు. ఫ్యామిలీతో పాటు లండన్‌లో నివాసం ఉంటున్న కోహ్లీ.. ఐపీఎల్ కోసం భారత్‌కు వచ్చాడు. ఐపీఎల్ 2026 మార్చి 28న ప్రారంభం కానుంది. తొలి మ్యాచ్‌లో డిఫెం డింగ్ ఛాంపియన్స్ రాయల్ ఛాలెంజర్స్ బెంగ ళూరు, సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్లు తలపడనున్నాయి. 18 ఏళ్ల సుదీర్ఘ నిరీక్షణకు తెరదించుతూ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు గత సీజన్‌లో విజేతగా నిలిచింది. ఆర్సీబీ చారిత్రాత్మక విజయంలో ఆ జట్టు స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ కీలక పాత్ర పోషించాడు. ఎనిమిది హాఫ్ సెంచరీలు సహా.. 144.71 స్ట్రైక్ రేట్, 54.75 అద్భుతమైన సగటుతో 657 పరుగులు చేశాడు. ఓపెనర్‌గా బరిలోకి దిగిన ఆతడు.. ఫిల్ సాల్ట్‌తో కలిసి జట్టుకు మెరుపు ఆరంభాలను అందించాడు. విరాట్ కోహ్లీ ఇప్పటికే.. టీ20లు, టెస్టుల నుంచి రిటైర్ అయ్యాడు. ప్రస్తుతం భారత్ తరఫున కేవలం వన్డేలు మాత్రమే ఆడుతున్నాడు. అవి కాకుండా ఐపీఎల్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు తరఫున ఆడుతున్నాడు. దీంతో అతడిని చూసేందుకు అభిమానులు స్టేడియానికి తరలివస్తున్నారు. 37 ఏళ్ల వయసులోనూ విరాట్.. అద్భుత ఆటతీరు కనబరుస్తున్నాడు. నిలకడగా రాణిస్తూ.. జట్టు విజయాల్లో కీలకపాత్ర పోషిస్తున్నాడు. ఇటీవల వన్డేల్లో అతడి గణాంకాలు ఈ విషయాన్ని రుజువు చేస్తున్నాయి. దక్షిణాఫ్రికాతో జరిగిన వన్డే సిరీస్‌లో కోహ్లీ.. 120 బంతుల్లో 135 రన్స్, 93 బంతుల్లో 102 రన్స్, 45 బంతుల్లో అజేయంగా 65 పరుగులు చేశాడు. ఆ తర్వాత న్యూజిలాండ్‌తో వన్డే సిరీస్‌లో మొదటి వన్డేలో 91 బంతుల్లో చేశాడు.


# "నేను, రోహిత్-కోహ్లి ఎవ్వరైనా తప్పుకోవాల్సిందే".. గంభీర్‌ను వెనకేసుకొస్తూ అశ్విన్ క్లియర్ మెసెజ్



భారత జట్టు మాజీ స్పిన్నర్ అశ్విన్ తన రిటైర్మెంట్ వెనుక కారణాలను చాలా కాలం తర్వాత వెల్లడించాడు. గౌతమ్ గంభీర్ తీసుకునే నిర్ణయాలు టీమ్ ప్రయోజనాల కోసమేనని, తనను లేదా కోహ్లీ, రోహిత్‌ను తప్పించాలని అనుకున్నా అది సరేనని తెలిపాడు. తన టైమ్ ముగిసిందనే తానే తప్పుకున్నానని చెప్పాడు. కెరీర్‌లో ఇగో తగ్గించడం ముఖ్యం అని కూడా ఈ సందర్భంగా పేర్కొన్నాడు. అశ్విన్ వ్యాఖ్యలు టీమిండియా క్రికెట్‌లో చర్చనీయాంశంగా మారాయి. టీమిండియాలో తనదైన ముద్ర వేసిన స్పిన్ దిగ్గజం రవిచంద్రన్ అశ్విన్ రిటైర్మెంట్ తర్వాత తన మనసులోని భావాలను ఓపెన్‌గా చెప్పాడు. 2024 డిసెంబర్‌లో భారత్ – ఆస్ట్రేలియా బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ మధ్యలోనే, బ్రిస్బేన్ టెస్ట్ అనంతరం అశ్విన్ రిటైర్మెంట్ ప్రకటించడం అప్పట్లో అందరికీ షాక్ ఇచ్చింది. 106 టెస్టుల్లో 537 వికెట్లు తీసి, అనిల్ కుంబ్లే తర్వాత భారత రెండో అత్యధిక వికెట్ల బౌలర్‌గా నిలిచిన అశ్విన్, తన నిర్ణయం వెనుక ఉన్న అసలు కారణాలను ఇప్పుడు వెల్లడించాడు. "నా జీవితంలో తీసుకునే నిర్ణయాలు నా చేతిలోనే ఉండాలి. అవి సరైందా కాదా అనేది తర్వాత చర్చించుకోవచ్చు. కానీ ఆ నిర్ణయం తీసుకోవాల్సింది నేనే. బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ సమయంలో జడేజా, నేను ప్రధాన స్పిన్నర్లుగా ఉన్నప్పుడు, వాషింగ్టన్ సుందర్ ఆడాడు. తర్వాత నేను మళ్లీ వచ్చాను. మళ్లీ బయటకు వెళ్లాల్సి వచ్చింది. అప్పుడు నాకు నా టైమ్ అయిపోయిందనే ఫీలింగ్ వచ్చింది" అని అశ్విన్ స్పష్టం చేశాడు. ఇక గౌతమ్ గంభీర్‌పై వచ్చిన ఫేవరిటిజం ఆరోపణలపై కూడా అశ్విన్ క్లారిటీ ఇచ్చాడు. "ఎవరైనా గంభీర్‌పై అసహనం కలిగి ఉండాలి అంటే అది నేనే కావాలి. ఎందుకంటే ఆయన కోచ్‌గా వచ్చినప్పుడు నేనే జట్టులో బయటకు వచ్చాను. గంభీర్ కోచ్‌గా తన పని చేస్తాడు. టీమ్ కోసం ఆయన ఏ నిర్ణయం తీసుకున్నా అది సరైనదే. నేను తప్పుకోవాలనుకున్నా, విరాట్ కోహ్లి లేదా రోహిత్ శర్మ తప్పుకోవాలనుకున్నా అది ఓకే. ఎందుకంటే అది గంభీర్ బాధ్యత" అని చెప్పాడు.

తన వ్యక్తిగత జీవితంలో కూడా ఇదే సిద్ధాంతం పాటిస్తానని అశ్విన్ తెలిపాడు. "నా తండ్రికి కూడా ఎప్పుడూ చెబుతుంటాను.. ఇతర ఆటగాళ్ల గురించి చెడుగా మాట్లాడొద్దు అని. మనం భావోద్వేగానికి లోనవుతాం. కానీ టీమ్ ప్రయోజనం ముఖ్యం. మన దేశంలో అభిమానంతో అజేయులమని భావిస్తాం.

# కొత్త కెప్టెన్, వైస్ కెప్టెన్‌ను ప్రకటించిన సన్‌రైజర్స్ హైదరాబాద్..





ఐపీఎల్ 2026 సీజన్ ప్రారంభానికి ముందు సన్ రైజర్స్ హైదరాబాద్ కీలక నిర్ణయం తీసుకుంది. రెగ్యులర్ కెప్టెన్ ప్యాట్ కమిన్స్ గాయం నుంచి కోలుకోకపోవడంతో అతడి ప్లేసులో ఇషాన్ కిషన్‌కు కెప్టెన్‌గా నియమించింది. అతడికి డిప్యూటీగా అభిషేక్ శర్మను ఎంపిక చేసింది. ఈ విషయాన్ని బుధవారం అధికారికంగా ప్రకటించింది. మార్చి 28న ఐపీఎల్ 2026 ప్రారంభం కానుంది. ప్యాట్ కమిన్స్ గాయం కారణంగా కొన్ని నెలలుగా క్రికెట్‌కు దూరమయ్యాడు. యాషెస్‌లో కేవలం ఒకే టెస్టు ఆడాడు. ఆ తర్వాత భారత్‌తో పరిమిత ఓవర్ల సిరీస్, టీ20 ప్రపంచకప్‌కు దూరమయ్యాడు. ప్రస్తుతం రీహాబ్‌లో ఉన్న అతడు.. మ్యాచ్ ఫిట్‌నెస్ సాధించేందుకు మరికొన్ని రోజులు పట్టే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో సన్ రైజర్స్ కొత్త కెప్టెన్‌ను ప్రకటించింది. దేశవాళీల్లో జార్ఖండ్ జట్టుకు సారథిగా వ్యవహరించిన ఇషాన్ కిషన్ వైపు.. సన్ రైజర్స్ మొగ్గుచూపించింది. అతడి సారథ్యంలోనే జార్ఖండ్.. సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీ విజేతగా నిలిచింది. ఇషాన్ కిషన్‌ను సన్ రైజర్స్ హైదరాబాద్ జట్టు... ఐపీఎల్ 2025 మెగా వేలంలో రూ.11.25 కోట్లకు దక్కించుకుంది. ఆ సీజన్‌లో 27 ఏళ్ల ఇషాన్.. 14 మ్యాచులలో 150కి పైగా స్ట్రైక్ రేటుతో 354 పరుగులు స్కోరు చేశాడు. మొత్తంగా ఐపీఎల్‌లో అతడు 119 మ్యాచులు ఆడాడు. 29 సగటు, 137 స్ట్రైక్ రేటుతో 2,998 పరుగులు చేశాడు. కమిన్స్ సారథ్యంలో సన్ రైజర్స్ హైదరాబాద్ 30 మ్యాచులు ఆడింది. అందులో 15 మ్యాచులలో గెలిచింది. మరో 14 మ్యాచులలో ఓడిపోయింది. 2024లో రన్నరప్‌గా నిలిచింది. గత సీజన్‌లో ఆరో స్థానంతో టోర్నీని ముగించింది.

గురువారం,
మార్చి 19 2026
మంచితనం
జర్నలిస్ట్ MANCHITANAM JOURNALIST DAILY దినపత్రిక
TGTEL/25/A4111



## స్కూల్ డేస్ ప్రేమకథతో వస్తున్న 'యూత్'.. ఆకట్టుకుంటున్న తెలుగు




అసురన్, విడుదల-2 వంటి చిత్రాలతో తన నటనతో మెప్పించిన తమిళ యువ నటుడు కెన్ కరుణాస్ కథానాయకుడిగా పరిచయమవుతూ, స్వయంగా దర్శకత్వం వహించిన చిత్రం 'యూత్'. తమిళంలో ఇప్పటికే మంచి బజ్ క్రియేట్ చేసిన ఈ చిత్రం, ఇప్పుడు తెలుగు ప్రేక్షకులను అలరించడానికి సిద్ధమైంది. తాజాగా ఈ సినిమా తెలుగు వెర్షన్ ట్రైలర్‌ను చిత్ర బృందం విడుదల చేసింది. ఈ ట్రైలర్ చూస్తుంటే.. మనల్ని స్కూల్ మరియు కాలేజ్ రోజులకు తీసుకెళ్లబోతున్నట్లు తెలుస్తుంది. ఇంటర్మీడియట్ చదివే ప్రవీణ్ (కెన్ కరుణాస్) అనే కుర్రాడు, చదువు కంటే ప్రేమకే ఎక్కువ ప్రాధాన్యత ఇస్తుంటాడు. ఐఏఎస్ కావాలనే తల్లి కోరికకు, తన మనసులోని ప్రేమ భావాలకు మధ్య జరిగే సంఘర్షణను కామెడీ మరియు ఎమోషన్ కలగలిపి చూపించారు. ఒక అమ్మాయిని ప్రేమిస్తే, ముగ్గురు అమ్మాయిలు ప్రవీణ్ వెంట పడటం అనే ఆసక్తికరమైన ట్విస్ట్‌తో ట్రైలర్ సాగింది. వీశీజఱవం

నేషనల్ అవార్డ్ గ్రహీత జి.వి. ప్రకాష్ కుమార్ అందించిన సంగీతం ఈ సినిమాకు పెద్ద ఎసెట్ అని చెప్పవచ్చు. ఈ చిత్రాన్ని పార్వత ఎంటర్టైన్మెంట్స్ నిర్మించగా, తెలుగులో జు2జ టాకీస్ బ్యానర్‌పై హౌస్‌ఫుల్ వినీత్ మరియు సందీప్ విడుదల చేస్తున్నారు. కెన్ కరుణాస్ సరసన అనిష్మా అనిల్ కుమార్, ప్రియాన్షి యాదవ్, మీనాక్షి దినేష్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. అలాగే సీనియర్ నటులు సూరజ్ వెంజరామూడు, దేవదర్శిని తల్లిదండ్రుల పాత్రల్లో కనిపించనున్నారు. తమిళంలో ఈ చిత్రం మార్చి 19న విడుదలవుతుండగా, తెలుగు వెర్షన్ మార్చి 26న థియేటర్లలోకి రానుంది.

## ఈ సీన్ పై సస్పెన్స్ వీడింది క్లారిటీగా చెప్పిన శ్రీలీల





పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ కథానాయకుడిగా హరీష్ శంకర్ దర్శకత్వంలో రూపొందిన చిత్రం 'ఉస్తాద్ భగత్ సింగ్'. దీనిపై సినీ వర్గాల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. ఉగాది పండగను పురస్కరించుకుని ఈ నెల 19న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుందీ మూవీ. శ్రీలీల, రాశీఖన్నా హీరోయిన్లు. మైత్రీ మూవీస్ మేకర్స్ పతాకంపై నవీన్ యెర్నేని, వై రవిశంకర్ ఈ సినిమాను నిర్మించారు. అశుతోష్ రాణా, నవాబ్ షా, అవినాష్, గౌతమి కీలక పాత్రల్లో నటించారు. ఈ సినిమా ప్రమోషనల్ కార్యక్రమాల్లో భాగంగా తాజాగా ప్రీ-రిలీజ్ ప్రెస్ కాన్ఫరెన్స్ ను ఏర్పాటు చేసింది చిత్రం యూనిట్. దర్శకుడు హరీష్ శంకర్, నిర్మాత్ నవీన్ యెర్నేని, హీరోయిన్లు రాశీఖన్నా, శ్రీలీల ఇందులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. సినిమా ఖచ్చితంగా సూపర్ హిట్ అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రీ రిలీజ్ ఈవెంట్ సందర్భంగా శ్రీలీల- మహేష్ ఆచంటకు సంబంధించిన ఓ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయిన విషయం తెలిసిందే. తన వెనుక నిల్చున్న మహేష్ అచంట వైపు శ్రీలీల కోపంగా చూసినట్లు కనిపించడం అభిమానులను గందరగోళానికి గురిచేసింది. తొలుత శ్రీలీల తన వెనుక నిల్చున్న మహేష్ వైపు తిరగడం, సీరియస్ లుక్ ఇవ్వడం ఈ వీడియోలో స్పష్టంగా రికార్డయింది. మొదట మహేష్ చిరు నవ్వు నవ్వినా, శ్రీలీల సీరియస్ గా చూడటంతో మౌనంగా మారిపోవడం ఇందులో చూడొచ్చు. మహేష్ రియాక్షన్ చూశాక.. ఏదో తేడా జరిగిందని అభిమానులు భావించారు. దీనిపై తొలుత మహేష్ ఆచంట స్పందించాడు. ఈ గందరగోళానికి తెరదించాడు. తన ఇన్‌స్టాగ్రామ్‌లో ఆ క్లిప్‌కు వివరణ ఇచ్చాడు. శ్రీలీల ఫోన్ తన దగ్గర ఉండిపోయిందని, ఆమె వెనక్కి తిరిగి చూసినప్పుడు ఫోన్ గురించి అడుగుతోందని అనుకున్నానని అన్నాడు. నిజానికి ఆమె వెనుక ఉన్న స్క్రీన్‌ను చూస్తోందని, అంతే తప్ప సీరియస్ గా తీసుకోవాల్సిన సంఘటన ఏదీ జరగలేదని, ఆమె ఎవరినీ అగౌరవపరచలేదని అన్నాడు. ఇప్పుడు ఇదే విషయాన్ని ప్రీరిలీజ్ ప్రెస్ కాన్ఫరెన్స్ సందర్భంగా శ్రీలీల కూడా క్లారిటీ ఇచ్చారు. పవన్ కల్యాణ్ స్పీచ్ వింటోన్న సమయంలో వెనుక నుండి ఓ సౌండ్ వినిపించింది. వెనక్కి తిరి గాను. ఆ యన (మహేష్ ఆచంట) వద్ద నా ఫోన్ ఉంది. ఆ ఫోన్ కోసం తిరి గానని ఆయన, ఏదో వినిపించిందని నేను వెనక్కి తిరిగి చూ శాను. అంతే తప్ప అక్కడ ఏమీ జరగలేదు.. అని శ్రీలీల చెప్పారు.

## హీరోయిన్లకు ప్రాధాన్యం ఉన్న సినిమాలకు హీరోలు భయపడుతున్నారు: తాప్సీ పన్ను





బాలీవుడ్‌లో తనదైన మాటలతో పాటు బలమైన పాత్రలతో గుర్తింపు తెచ్చుకున్న నటి తాప్సీ పన్ను తాజాగా చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. సినీ పరిశ్రమలో ఉన్న పురుషాధిక్యతపై ఆమె గతంలో చేసిన వ్యాఖ్యలు మళ్లీ చర్చకు దారితీస్తున్నాయి. తాజాగా ఒక ఇంటర్వ్యూలో మాట్లాడిన తాప్సీ, కథానాయికలకు ఎక్కువ ప్రాధాన్యం ఉన్న సినిమాల్లో నటించేందుకు చాలా మంది హీరోలు వెనకడుగు వేస్తున్నారని వెల్లడించారు. ముఖ్యంగా తాను ఒక సినిమాలో డబుల్ రోల్ చేస్తున్న సమయంలో జరిగిన ఒక అనుభవాన్ని ఆమె పంచుకున్నారు. ఆ సినిమా కోసం మేకర్స్ ముందుగా ఒక ప్రముఖ స్టార్ హీరోను సంప్రదించారని తాప్సీ చెప్పారు. అయితే కథలో హీరోయిన్ పాత్రకు ఎక్కువ ప్రాధాన్యం ఉంటుందని తెలుసుకున్న ఆ హీరో, అభద్రతా భావంతో ఆ ప్రాజెక్ట్‌ను తిరస్కరించాడని ఆమె తెలిపారు. ఆ హీరోతో తాను గతంలో కలిసి పనిచేసినప్పటికీ, కేవలం పాత్ర నిడివితో పాటు ప్రాధాన్యం కారణంగా ఆయన వెనక్కి తగ్గడం తనకు ఆశ్చర్యం కలిగించిందని తాప్సీ పేర్కొన్నారు. అంతేకాకుండా, ఇండస్ట్రీలోకి కొత్తగా వచ్చిన యువ హీరోలు కూడా హీరోయిన్ ఓరియెంటెడ్ సినిమాల్లో నటించేందుకు పెద్దగా ఆసక్తి చూపడం లేదని ఆమె అభిప్రాయపడ్డారు. ప్రేక్షకుల ప్రశంసలు హీరోయిన్ పాత్రకే ఎక్కువగా దక్కుతాయనే భావన వారిలో ఉండటంతో ఇలాంటి సినిమాలను చాలా మంది హీరోలు దూరంగా ఉంచుతున్నారని ఆమె అన్నారు. గ్లామర్ పాత్రలకే పరిమితం కాకుండా, బలమైన కథలతో కూడిన సినిమాల్లో నటిస్తూ ప్రత్యేక గుర్తింపు సంపాదించిన తాప్సీ పన్ను చేసిన ఈ వ్యాఖ్యలు ఇప్పుడు సోషల్ మీడియాలో విస్తృతంగా చర్చకు దారితీస్తున్నాయి. చిత్ర పరిశ్రమలో సమానత్వం, మహిళా పాత్రలకు ప్రాధాన్యం వంటి అంశాలపై ఆమె మాట్లాడటంపై నెటిజన్లు భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు.

## ఉస్తాద్ కోసం పవన్ రెమ్యునరేషన్



పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ కథానాయకుడిగా హరీష్ శంకర్ దర్శకత్వంలో రూపొందిన చిత్రం 'ఉస్తాద్ భగత్ సింగ్'. దీనిపై సినీ వర్గాల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. ఉగాది పండగను పురస్కరించుకుని ఈ నెల 19న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుందీ మూవీ. శ్రీలీల, రాశీఖన్నా హీరోయిన్లు. మైత్రీ మూవీస్ మేకర్స్ పతాకంపై నవీన్ యెర్నేని, వై రవిశంకర్ ఈ సినిమాను నిర్మించారు. అశుతోష్ రాణా, నవాబ్ షా, అవినాష్, గౌతమి కీలక పాత్రల్లో నటించారు.

సినిమా టిక్కెట్ ధరల పెంపుపై కొద్ది రోజులుగా విస్తృతంగా చర్చ జరుగుతోంది. ఈ నేపథ్యంలో అభిమానులకు శుభవార్త అందింది. నైజాం ప్రాంతంలో టికెట్ రేట్లు పెంచకూడదని మైత్రీ మూవీస్ మేకర్స్ నిర్ణయించింది. ఎప్పట్లాగే సాధారణ టిక్కెట్ ధరలకే ప్రేక్షకుల ముందుకు తీసుకుని రాబోతోంది. మామూలు టికెట్ రేట్లకే ఉస్తాద్ భగత్ సింగ్ విడుదల కానుంది. ఈ నిర్ణయం తెలంగాణలో పవన్ కళ్యాణ్ అభిమానులను ఆనందంలో నింపింది. కాగా- ఈ సినిమా ప్రమోషనల్ కార్యక్రమాల్లో భాగంగా తాజాగా ప్రీ-రిలీజ్ ప్రెస్ కాన్ఫరెన్స్ ను ఏర్పాటు చేసింది చిత్రం యూనిట్. దర్శకుడు హరీష్ శంకర్, నిర్మాత్ నవీన్ యెర్నేని, హీరోయిన్లు రాశీఖన్నా, శ్రీలీల ఇందులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. సినిమా ఖచ్చితంగా సూపర్ హిట్ అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కమర్షియల్ ప్లస్ ఫ్యామిలీ ఎంటర్‌టైన్‌మెంట్ గా వచ్చిన మన శంకరవరప్రసాద్ గారు కాకుండా ఓ ఫుల్ లెంగ్త్ బిగ్ స్టార్ ఫుల్ కమర్షియల్ ఎంటర్టైన్మెంట్ సినిమా వచ్చి చాలా రోజులైందని, ఆ లోటును ఉస్తాద్ భర్తీ చేస్తుందని హరీష్ శంకర్ చెప్పారు. సినిమా నిడివి రెండున్నర గంటలలోపే ఉంటుందని, ప్రతి ఫ్రేమ్ కూడా విజిల్స్ వేయించేలా ఉంటుందని అన్నారు. థియేటర్లకు రిపీట్ ఆడియన్స్ వచ్చేలా చిత్రాన్ని రూపొందించామని చెప్పారు. లాస్ట్ మినిట్‌లో థమన్ హీరోలా ఎంటర్ అయ్యాడని, ఆయనకు మనస్ఫూర్తిగా ధన్యవాదాలు చెబుతున్నానని హరీష్ శంకర్ అన్నారు. ఒక పెద్ద కమర్షియల్ సినిమాకు 12 రోజుల్లో బ్యాక్ గ్రౌండ్ మ్యూజిక్ చేయడం మామూలు విషయం కాదని, కష్ట సమయంలో థమన్ తోడుగా నిలిచాడని అన్నారు. మా బావ (థమన్) ను జీవితాంతం గుర్తు పెట్టుకుంటానని అన్నారు. అనంతరం నవీన్ యెర్నేని మాట్లాడారు. సినిమా చేద్దామనుకున్నప్పుడు పవన్ కల్యాణ్ నామమాత్రంగా అడ్వాన్స్ తీసుకున్నారని, అప్పటి నుండి ఇప్పటివరకు ఒక్క రూపాయి కూడా రెమ్యునరేషన్ గా తీసుకోలేదని అన్నారు. సినిమా డిలే కావడం వల్ల నిర్మాత కంఫర్టబుల్ గా ఉండాలనే ఉద్దేశంతో తమను ప్రోత్సహించారని చెప్పారు. మూడు నెలల్లో సినిమా కంప్లీట్ చేస్తానని షూటింగ్ మొదటి రోజే చెప్పారని, దానికి అనుగుణంగా కష్టపడ్డారని అననారు. రాజకీయాల్లో కొనసాగుతున్నప్పటికీ పవన్ ప్రతి రోజూ షూటింగ్ కు వచ్చేవాడని, 12 నుండి 15 గంటల పాటు కష్టపడ్డాడని అన్నారు. సినిమా కోసం తనను తాను ట్రాన్స్ ఫామ్ అయ్యారని, ప్రేక్షకులు పవన్ కల్యాణ్ ను ఎలా చూడాలని కోరుకుంటారో అలాంటి లుక్ తో కనిపించారని, ఈ మధ్యకాలంలో ది బెస్ట్ అనిపించేలా పేర్కొన్నారు.


## 'ధురంధర్ 2' తెలుగు ఫ్యాన్స్‌కు బ్యాడ్ న్యూస్.. ప్రీమియర్ షోలు క్యాన్సిల్



గతేడాది వచ్చిన 'ధురంధర్' సినిమా బాక్సాఫీస్ దగ్గర ఎలాంటి సంచలనాలు సృష్టించిందో చెప్పాల్సిన పనిలేదు. ఆదిత్య ధర్ దర్శకత్వంలో రణవీర్ సింగ్ హీరోగా నటించిన ఈ చిత్రం.. 2025లో అత్యధిక కలెక్షన్స్ రాబట్టిన మూవీగా రికార్డులకెక్కింది. ఇప్పుడు దానికి కొనసాగింపుగా తెరకెక్కిన పార్ట్ 'ధురంధర్: ది రివేంజ్' బాక్సాఫీస్ వద్ద సరికొత్త చరిత్ర సృష్టించడానికి సిద్ధమైంది. అయితే 'ధురంధర్ 2' కోసం ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న తెలుగు ఫ్యాన్స్ కి ఓ బ్యాడ్ న్యూస్.

'ధురంధర్' సినిమాని హిందీలో మాత్రమే రిలీజ్ చేయగా.. 'ధురంధర్ 2' చిత్రాన్ని పాన్ ఇండియా స్థాయిలో హిందీతో పాటు తెలుగు, తమిళం. కన్నడ, మలయాళ భాషల్లో విడుదల చేస్తున్న సంగతి తెలిసిందే. మార్చి 19న వరల్డ్ వైడ్ గ్రాండ్ రిలీజ్ కి మేకర్స్ ఏర్పాట్లు చేశారు. ఒకరోజు ముందుగానే ఇవాళ (మార్చి 18) పెయిడ్ ప్రివ్యూలు ప్లాన్ చేశారు. తెలుగులో ముందుగానే చూడాలని ప్రీమియర్ షోలకి ఎగబడి టికెట్లు బుక్ చేసుకున్నారు. అయితే ఇప్పుడు వారికి నిరాశ ఎదురైంది. తెలుగు ప్రీమియర్లు క్యాన్సిల్ అయినట్లు తెలుస్తోంది. బుధవారం 'ధురంధర్ 2: ది రివెంజ్' ప్రీమియర్స్‌ను పలు మల్టీప్లెక్స్‌లు, సింగిల్ స్క్రీన్ థియేటర్లు క్యాన్సిల్ చేశాయి. టికెట్లు బుక్ చేసుకున్న ప్రేక్షకులకు అమౌంట్ రిఫండ్ చేస్తున్నారు. ఈ మేరకు మెసేజులు వస్తున్నట్లు సోషల్ మీడియాలో పోస్టులు కనిపిస్తున్నాయి. టెక్నికల్ ఇష్యూతో కంటెంట్ డెలివరీలో ఆలస్యం కారణంగా తెలుగు, తమిళ వెర్షన్ల ప్రీమియర్స్ క్యాన్సల్ అయినట్లు తెలుస్తోంది. హిందీ వెర్షన్ షోలు మాత్రం ప్రదర్శిస్తారని తెలుస్తోంది. గురువారం యథాతథంగా హిందీతో పాటు తెలుగులోనూ ఈ సినిమా రెగ్యులర్ షోలు ప్రదర్శించనున్నట్లు సమాచారం. 'ధురంధర్ 2' సినిమా సుమారు 3 గంటల 49 నిమిషాల నిడివితో థియేటర్లలోకి వస్తోంది. మొదటి భాగం ఎక్కడ ఎండ్ అయిందో, అక్కడి నుంచే పార్ట్-2 స్టోరీ ప్రారంభం కానుంది. రణవీర్ సింగ్ తో పాటుగా సారా అర్జున్, ఆర్. మాధవన్, సంజయ్ దత్, అర్జున్ రాంపాల్, రాకేష్ బేడి పాత్రలు రెండో భాగంలో ప్రధానంగా కనిపించనున్నాయి. జియో స్టూడియోస్ సమర్పణలో దీ62 స్టూడియోస్ బ్యానర్ పై జ్యోతి దేశ్‌పాండే, ఆదిత్య ధర్, నిర్మించారు.

## 'సర్కే చునరి' పాటపై కేంద్రం నిషేధం.. స్వేచ్ఛకు నైతికత హద్దులు ఉండాలన్న అశ్విన్ వైష్ణవ్



బాలీవుడ్ సినీ నటులు నోరా ఫతేహి, సంజయ్ దత్ నటించిన 'సర్కే చునరి' పాటపై కేంద్ర ప్రభుత్వం నిషేధం విధించింది. ఈ పాటలోని సాహిత్యం మరియు దృశ్యాలు అసభ్యకరంగా ఉన్నాయన్న విమర్శల నేపథ్యంలో కేంద్ర సమాచార, ప్రసార శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ లోక్‌సభలో ఈ నిర్ణయాన్ని ధృవీకరించారు. సమాజ్ వాదీ పార్టీ ఎంపీ ఆనంద్ భదౌరియా అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ, రాజ్యాంగంలోని ఆర్టికల్ 19(2) ప్రకారం భావప్రకటనా స్వేచ్ఛ అనేది సంపూర్ణమైనది కాదని, అది సమాజం, సంస్కృతి, నైతికతకు లోబడి ఉండాలని స్పష్టం చేశారు. ముఖ్యంగా డిజిటల్ మాధ్యమాల్లో సమాచారం వేగంగా వ్యాపిస్తున్న తరుణంలో మహిళలు, పిల్లలు మరియు వెనుకబడిన వర్గాల రక్షణ కోసం ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవడానికి సిద్ధంగా ఉందని ఆయన పేర్కొన్నారు. 'కేడీ: ది డెవిల్' చిత్రంలోని ఈ పాట చేశారు.

**Printed by Published by Derangula Rani on behalf of Derangula Rani, printed at and published at 45-238/3, Srinivas Nagar, Jagathgirigutta, Qutubullapur editor Derangula Rani.VASISTA PRINTERS18-97, #306, 3RD FLOOR, RAJINIGANDHA COMPLEX, KAMALA NAGAR, CHAITANYAPURI, RANGAREDDY, TELANGANA - 500060** TGTEL/25/A4111